రిపోర్టర్లు కావలెను

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust https://prajatheerpudaily.com

APTEL/2001/5268


# ప్రజాతీర్పు

**The people's Verdict**

**తెలుగు జాతీయ దినపత్రిక**


సంపుటి : 24 | సంచిక : 321 | హైదరాబాద్ | మంగళవారం 29 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


## 21 మంది బెటాలియన్ పోలీసుల అరెస్టు



**ధర్నాచౌక్ వద్ద నిరసన.. షోకాజ్ నోటీసులు**

హైదరాబాద్‌లో సెక్షన్ 163 అమల్లో ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించిన 21మంది బెటాలియన్ కానిస్టేబుళ్లపై డీజీపీ క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. సోమవారం ఇందిరాపార్క్‌వద్ద ధర్నాలో పాల్గొన్న 21 మంది కానిస్టేబుళ్లపై రెండు కేసులు నమోదు చేసి, యూనిఫామ్‌లో డిసిట్కప్లైన్‌ను ఉల్లంఘించారని నోటీసులు జారీ చేశారు. ధర్నా చౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న 21 మంది బెటాలియన్ పోలీసులను అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## ఇందిరమ్మ ఇండ్ల కమిటీల జీవో రాజ్యాంగ విరుద్ధం

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిర్మల్ ఎమ్మెల్యే ఏ మహేశ్వర్‌రెడ్డి తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. గ్రామసభల ఆమోదం లేకుండా ఈ


- మిగతా 2వ పేజీలో




# రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారు

**మోడీ ప్రభుత్వంపై ప్రియాంక మండిపాటు**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, వాయనాడ్)**

కేరళలోని వాయనాడ్‌లో రెండో విడత ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ అభ్యర్థి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సోమవారం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్డీఏ పాలనలో రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారని ఆరోపించారు. మీనాన్‌గడీలో జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ మణిపూర్ హింసను ప్రస్తావించారు. దేశంలోని మైనారిటీలపై ఓ పథకం ప్రకారం దాడులు జరుగుతున్నాయని చెప్పారు. 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మైనారిటీలలో భయాన్ని, ఆగ్రహాన్ని, ఆవేదనను వ్యాపింపజేస్తున్న విషయం మీకు తెలుసు. మైనారిటీలపై జరిగిన దాడులను మీరు చూశారు. మణిపూర్‌లో జరిగిన హింసను చూశారు. ఓ పథకం ప్రకారం విద్వేషాన్ని వ్యాప్తి చేశారు. మైనారిటీలలో భయాన్ని రేకెత్తించారు' అని ప్రియాంక అన్నారు. సామాన్య ప్రజలకు బదులుగా నరేంద్ర మోడీ స్నేహితుల కోసం ప్రభుత్వం అనేక విధానాలు రూపొందించిందని ధ్వజమెత్తారు. రాత్రింవళ్లూ కష్టించి పనిచేసే రైతులపై ఈ ప్రభుత్వానికి కనికరం లేదని, గిరిజనుల సమస్యలను పట్టించుకునే నాథుడే లేదని అంటూ వారి భూములను సంపన్నులు ఆక్రమిస్తున్నారని చెప్పారు. వాయనాడ్ స్థానానికి రాజీనామా చేసినప్పుడు తన సోదరుడు రాహుల్ గాంధీ ఎంత ఆవేదన చెందాడో తనకు తెలుసునని అన్నారు. 'ఇవాళ మేము పెద్ద పోరాటం చేస్తున్నాము. దానికి రాహుల్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ దేశం ఏ విలువలపై నిర్మితమైనదో వాటి కోసం మేమంతా పోరాడుతున్నాము. రాజ్యాంగ విలువల కోసం పోరాడుతున్నాము. మన ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నాము. సమానత్వం కోసం పోరాడు తున్నాము. మీలో ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో ఓ సైనికుడే' అని ప్రియాంక చెప్పారు. కాగా నియోజకవర్గంలో జరిగిన మరో రెండు సభలలో కూడా ఆమె ప్రసంగించారు. వాయనాడ్‌లో ఎల్డీఎఫ్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సత్యన్ మొకెరీతో ప్రియాంక తలపడు తున్నారు. అక్కడ బీజేపీ అభ్యర్థిగా నవ్య హరిదాస్ పోటీ చేస్తున్నారు.

## సచివాలయ సిబ్బందిపై నిఘా



**సచివాలయం చుట్టూ 163 సెక్షన్**

**సోషల్ మీడియా పోస్టులపైనా దృష్టి**

**చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ నుంచి మెమో జారీ**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

బెటాలియన్ కానిస్టేబుళ్ల తిరుగుబాటుతో సచివాలయ భద్రతాధికారులు అప్రమత్తమయ్యారు. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న టీజీఎస్పీ అధికారులు, కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేస్తూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సోమవారం మెమో జారీ చేశారు. సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బందిపై నిఘా ఉన్నదని హెచ్చరించారు. 'ఏం చేస్తున్నారు..? ఎకడికి వెళ్తున్నారు..? ఎవరిని కలుస్తున్నారు..? ఎవరితో మాట్లాడుతున్నారు ? సోషల్ మీడియాలో ఏ పోస్టులు పెడుతున్నారు ? వంటి విషయాల మీద నిఘా ఉంటుంది' అని పేర్కొన్నారు. ధర్నాల్లో పాల్గొనవద్దని, పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో 163 సెక్షన్ అమలులో ఉన్నది కాబట్టి, ధర్నాలు చేయొద్దని కుటుంబసభ్యులకు, బంధువులకు, మిత్రులకు, తోటి సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియాలో పోలీసులకు వ్యతిరేకంగా పోస్టులు పెడితే తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా?: కేటీఆర్** 2

## ఈ అవార్డుతో జీవితానికి పరిపూర్ణత



**రచ్చ గెలిచి ఇంట గెలిచానని చిరంజీవి భావోద్వేగం**

**నేను తెలుగు సినిమా కుటుంబ సభ్యున్నే : అమితాబ్**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

సినీరంగంలో తాను రచ్చ గెలిచి ఇంట గెలిచానని వ్యాఖ్యానించారు అగ్ర నటుడు చిరంజీవి. ఏఎన్నార్ నేషనల్ అవార్డును అందుకోవడంతో తాను ఇంట గెలిచానని గర్వంగా ఉందన్నారు. వజ్రోత్సవాల సందర్భంగా తనకు జరిగిన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకొని చిరంజీవి భావోద్వేగానికి గురయ్యారు. సోమవారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో నిర్వహించిన వేడుకలో 'అక్కినేని నాగేశ్వరరావు జాతీయ అవార్డు'ను ఆయన అందుకున్నారు. 2024 సంవత్సరానికిగానూ ఈ అవార్డును ప్రదానం చేశారు. అమితాబ్‌బచ్చన్ చేతుల మీదుగా చిరంజీవి పురస్కారాన్ని స్వీకరించారు.

**చిరంజీవి ఏది అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారు: అమితాబ్‌బచ్చన్**

చిరంజీవి, నాగార్జున, నాగ్‌అశ్విన్ వంటి వారు నన్ను తెలుగు సినిమాల్లో భాగం చేశారు. తెలుగు ఇండస్ట్రీలో నేను కూడా ఓ సభ్యుడినేనని గర్వంగా చెప్పుకుంటా. తెలుగు చిత్రసీమలో నన్నూ ఓ భాగంగా పరిగణించండి. ఇండియన్ సినిమాకు నాగేశ్వరరావుగారు చేసిన సేవలు అనితరసాధ్యం. ఇక చిరంజీవి నేను ఎప్పుడు ఏది అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారు.


- మిగతా 2వ పేజీలో


**బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలి**




2లో



3లో

**వక్ఫ్ సవరణ బిల్లుపై మీటింగ్.. విపక్ష ఎంపీల వాకౌట్**

## ఫాంహౌస్ ఘటన వెనుక కుట్ర ఉంది.. హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..



దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి కానీ..పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కుట్రలను బయటపెట్టినందుకే కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారన్నారు. జన్వాడలోని ఓ విల్లాలో జరిగిన పార్టీ తెలంగాణ రాజకీయాలను హీటెక్కిస్తోంది.. పార్టీలో భారీగా విదేశీ మద్యాన్ని పట్టుబటడం.. డ్రగ్స్ వినియోగించినట్లు ఒకరికి పాజిటివ్ తేలడంతో పోలీసులు విచారణను వేగవంతంచేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ ఘటన వెనుక ప్రభుత్వ కుట్ర ఉందంటూ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హరీష్ రావు.. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి కానీ..పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. తనపై కూడా విచారణ జరుపుతున్నారని.. మూసీ కుట్రలను బయటపెట్టినందుకే కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారంటూ పేర్కొన్నారు. అసలు పార్టీ జరిగింది ఫామ్‌హౌస్ కాదు.. రాజ్ పాకాల కొత్తగా కట్టిన ఇల్లు అని హరీష్ రావు పేర్కొన్నారు. డ్రగ్స్ పార్టీ, రేవ్ పార్టీ అని మాట్లాడుతున్నారని.. లీకులు ఇస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారంటూ పేర్కొన్నారు. రేవ్ పార్టీలో పిల్లలు, వృద్ధులు ఉంటారా? అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కొనలేకనే.. కేటీఆర్ పై బురద జల్లుతున్నారని తెలిపారు. ఫాంహౌస్ ఫంక్షన్ లో కేటీఆర్ సతీమణి లేరన్నారు. కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలు గమనిస్తున్నారన్నారని.. సీఎం రేవంత్ రెడ్డికి


- మిగతా 2వ పేజీలో




## విజయమ్మ జడ్జిగా ఎలా ఉంటారు..

**బాలినేని కామెంట్లపై మాజీ మంత్రి పేర్ని నాని కౌంటర్**

వైఎస్ జగన్, షర్మిల మధ్య తలెత్తిన ఆస్తి వివాదంలో విజయమ్మ జడ్జిగా ఉండాలని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి పేర్ని నాని ఘాటుగా స్పందించారు. జడ్జిగా ఉండేవాళ్లు మధ్యస్థంగా ఉండాలి కదా.. ఒకరివైపు ఉండేవాళ్లు జడ్జి ఎలా అవుతారని ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో


- మిగతా 2వ పేజీలో


**కోప్రి పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానం నుంచి మహారాష్ట్ర సీఎం నామినేషన్..**

3లో





## ఆపద అంటే నేనున్నానంటున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

### గ్రామస్తులకు ఆపదొచ్చిందంటే నేనున్నానంటున్నా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న చిర్ర ఈరమ్మకు ఆర్థికసాయం

(ప్రజాతీర్పు ప్రతినిధి, జగిత్యాల)

రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చిర్ర ఈరమ్మ మన గ్రామ మాజీ వార్డ్ మెంబర్ గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతు తొర్రూర్ యాదగిరి ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన చిర్ర సప్తగిరి, యుగంధర్ కుమారులు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న సమాచారం తెలుసుకున్న మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. చిర్రా ఈరమ్మకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించారు. ఈ ఓదార్పులో లేతకుల మహేందర్ రెడ్డి, యాదవ రెడ్డి, సురేందర్ రెడ్డి, కోల సంపత్, వారి కుమారులు పాల్గొన్నారు..

## ఈ అవార్డుతో జీవితానికి పరిపూర్ణత

(మొదటి పేజీ తరువాయి)

చిరంజీవి ప్రేమ, అభిమానానికి ధన్యవాదాలు. అమితాబ్‌బచ్చన్ నాకు గురువు, స్ఫూర్తిప్రదాత. నాకు ఏ అవార్డు వచ్చినా తొలుత ఆయన నుంచే శుభాకాంక్షలు అందుతాయి. పద్మభూషణ్ అవార్డు వచ్చినప్పుడు జరిగిన సన్మాన కార్యక్రమంలో అమితాబ్‌గారు 'చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా' అని చెప్పడం నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఆయన మాటలు నాకు స్ఫూర్తినిచ్చాయి. అమితాబ్‌బచ్చన్‌గారితో గడిపిన ప్రతి క్షణం విలువైనది. ఇండియన్ సినిమాకు బాద్‌షా, షెహన్‌షా అయిన అమితాబ్ నుంచి ఈ అవార్డు స్వీకరించడం గర్వంగా ఉంది. తెలుగులో ఇంట గెలిచి రచ్చ గెలవాలి అనే ఓ నానుడి ఉంది. నా విషయంలో రచ్చ గెలిచి ఇంట గెలిచానని అనిపిస్తోంది. నేను ఇంట గెలిచే అవకాశం తెలుగు సినిమా వజ్రోత్సవాల సమయంలో వచ్చింది. నాకు అప్పుడు లెజెండరీ పురస్కారం ప్రదానం చేశారు. అప్పుడు ఎంతో ఆనందపడి ధన్యుణ్ణి అనుకున్నా. కానీ కొన్ని ప్రతికూల పరిస్థితుల వల్ల, కొందరు వ్యక్తులు హర్షించని కారణంగా ఆ పురస్కారాన్ని తీసుకోవడం సముచితం అనిపించలేదు. అందుకే ఆ రోజు అవార్డుని ఓ క్యాప్సుల్ బాక్స్‌లో పడేసి నాకు అర్హత ఎప్పుడు వస్తుందో అప్పుడే తీసుకుంటానని చెప్పాను. ఆ రోజు నేను ఇంట గెలవలేదు. ఈ రోజు ది గ్రేట్ ఏఎన్నార్ అవార్డును ది గ్రేట్ అమితాబ్‌బచ్చన్‌గారి చేతుల మీదుగా అందుకున్నా. ఇప్పుడు నేను ఇంట గెలిచాను.. రచ్చగెలిచాను అనిపిస్తోంది. ఈ పురస్కార ప్రదానం గురించి చెప్పడానికి నాగార్జున, వెంకట్ ఇంటికి వచ్చినప్పుడు చాలా ఆనందించాను. నాకు పద్మభూషణ్, పద్మవిభూషణ్, గిన్నిస్‌బుక్‌లో స్థానం వచ్చినా ఈ అవార్డు విషయంలో నా భావోద్వేగం వేరుగా ఉంది. నావాళ్లు నన్ను గుర్తించి అవార్డు ఇస్తుండటం నాకు గొప్ప విషయంగా అనిపించింది. ఇది నాకు అన్ని పురస్కారాలకు మించిన ప్రత్యేకమైన అవార్డు అని నాగార్జునతో చెప్పాను. ఈ వేడుకలో మా అమ్మని ముందు సీటులో కూర్చొబెట్టడానికి ప్రధాన కారణం..అమ్మ నాగేశ్వరరావుగారికి వీరాభిమాని. అక్కినేని నాగేశ్వరరావుగారితో కలిసి 'మెకానిక్ అల్లుడు' చిత్రంలో నటించినప్పుడు ఎన్నో మంచి విషయాలు నేర్చుకున్నా. సెట్‌లో ఆయన్ని చూస్తే నడిచే ఎన్‌సైక్లోపీడియా అనిపించేది. ఆయన నాకు పితృసమానులు. ఈ విషయం ఎక్కడా చెప్పే అవకాశం రాలేదు. అందుకే ఇక్కడ చెబుతున్నా. దేవానంద్, లతా మంగేష్కర్, అమితాబ్ బచ్చన్, కె.బాలచందర్ వంటి లెజెండ్స్‌కు దక్కిన ఈ పురస్కారం నాకు దక్కడ పూర్వ జన్మ సుకృతం. ఈ అవార్డు నా జీవితానికి పరిపూర్ణతనిచ్చింది. ఈ రోజుని జీవితాంతం గుర్తుంచుకుంటాను. నాగార్జున నాకు భగవంతుడు ఇచ్చిన అద్భుతమైన స్నేహితుడు. నాకు ఆహారం, ఆరోగ్యం విషయంలో ఎప్పుడూ సలహాలిస్తుంటాడు. ఆయన ఏం చెప్పినా ఫాలో అయిపోతుంటాను. అక్కినేని కుటుంబం మొత్తం మా కుటుంబ సభ్యుల్లాంటివారే. వారు చూపించే ప్రేమను నేను జీవితాంతం పదిలపరచుకుంటాను. 'భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే గొప్ప వ్యక్తులను గౌరవించుకోవడమే ఏఎన్నార్ అవార్డు ముఖ్య ఉద్దేశం. ఈ రోజు ఈ వేదికపై అలాంటి గొప్ప వ్యక్తులు ఇద్దరు ఉన్నారు. వారే ఇండియన్ సినిమా బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, మెగాస్టార్ చిరంజీవి. ఈ ఏడాది ఏఎన్నార్ పురస్కారాన్ని నా మిత్రుడు పద్మవిభూషణ్ చిరంజీవికి అందిస్తున్నందుకు మా కుటుంబసభ్యులంతా గర్విస్తున్నాం.. ఆనందిస్తున్నాం. దాన్ని మనందరం ఎంతగానో ఆరాధించే పద్మవిభూషణ్ అమితాబ్‌బచ్చన్‌గారు ప్రజెంట్ చేయడం ఈ వేడుకకు ఇంకా ప్రత్యేకం. రీసెంట్‌గా 'కల్కి' చూశాను. అమితాబ్‌జీ అశ్వత్థామగా చూసినప్పుడు మా ఒరిజినల్ మాస్ హీరో ఈజ్ బ్యాక్ అనిపించింది. ఇదే విషయం ఆయనకు కాల్ చేసి చెప్పాను. మాలాంటివారందరికీ ఆయనే ఇన్‌స్పిరేషన్. ఇక మిత్రుడు చిరంజీవితో నాకెన్నో బ్యూటిఫుల్ మెమరీస్ ఉన్నాయి. ఇంకా ఈ కార్యక్రమంలో చిరంజీవి తల్లిగారైన అంజనాదేవి, టి.సుబ్బిరామిరెడ్డి, వెంకటేశ్, ఎం.ఎం.కీరవాణి, రామ్‌చరణ్, బ్రహ్మానందం తదితరులతోపాటు అక్కినేని కుటుంబసభ్యులందరూ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీల జీవో రాజ్యాంగ విరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కమిటీలను ఏర్పాటు చేసేందుకు వీలుకల్పిస్తూ ఈ నెల 11న ఆర్అండ్‌బీ శాఖ కార్యదర్శి జారీచేసిన జీవో 33 రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం-2018లోని నిబంధనలతోపాటు 73వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా ఉన్నదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు పేర్కొంటూ.. ఆ జీవోను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. గ్రామసభలు, వార్డు కమిటీల ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టడం అక్రమమని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులను సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు నియమిస్తారని, దీంతో ఆ కమిటీలు అధికారపార్టీకి చెందినవారిని లబ్ధిదారులుగా ఎంపికచేసి, నిజమైన నిరుపేదలకు తీరని అన్యాయం చేసే అవకాశం ఉన్నదని వివరించారు. ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులకు చోటు కల్పించకుండా గతంలో ఇదే తరహాలో జారీ చేసిన 10, 12 జీవోలను హైకోర్టు డిస్మిస్ చేసిందని గుర్తుచేస్తూ.. ప్రజాహిత కార్యక్రమాలకు విధిగా గ్రామసభల అనుమతి తీసుకోవాలని తెలిపారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ఈ వాదనల అనంతరం హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

# బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలి

### కులగణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్




కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు వెనుకబడినవర్గాలకు 42% రిజర్వేషన్లు అమలుచేయాలని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. నిర్ణీత గడువులోగా కులగణన ప్రక్రియను పూర్తిచేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. సోమవారం ఆయన హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. జంతువులు, పక్షుల గణనకు సర్వేలు చేసే ప్రభుత్వాలు బీసీ కులగుణన చేపట్టకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. వెనుకబడిన వారి వివరాలు తేలితే తిరుగుబాటు వస్తుందనే భయంతోనే మిన్నకుండిపోయాయని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అన్ని రాష్ట్రాల్లో కులగణన చేపట్టాలని, మండల్ కమిషన్ సిఫార్సులను అమలుచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన బాధ్యతలను బీసీ సంక్షేమ శాఖకు కాకుండా టౌన్‌ప్లానింగ్ విభాగానికి ఎందుకు అప్పగించిందని ప్రశ్నించారు. సమావేశంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్, ఉపేంద్ర, శుభప్రద్‌పటేల్, గొర్రెలు, మేకల సహకార సంఘం మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య పాల్గొన్నారు.

# రాణీ దుర్గావతి ధైర్య సాహసాలు మహిళలకు ఆదర్శం

### నారీ శక్తికి ప్రతీక పుస్తకావిష్కరణ సభలో వక్తలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



వీరనారి రాణీ దుర్గావతి ధైర్య సాహసాలు మహిళలకు ఆదర్శ ప్రాయమని వక్తలు అభిప్రాయపడ్డారు. రాణీ దుర్గావతి 500 సంవత్సరాల జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆమెను స్మరించుకునే కార్యక్ర మాలు ముమ్మరంగా జరుగు తున్నాయి. అందులో భాగంగా వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విద్యానగర్‌లో రాణీ దుర్గావతి -నారీ శక్తికి ప్రతీక అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారతి వనవాసీ కల్యాణ పరిషత్ విద్యా ప్రముఖ్ రామచంద్రయ్య, ఇతర వక్తలు రాణి దుర్గావతి ధైర్య సాహసాలను కొనియాడారు. 562 లో మొగల్ సామ్రాజ్యంలోని అక్బర్ మాల్వా ను ఓడించే ప్రయత్నంలో తన తన కుడి కంటిని బాణంతో గాయమైనా.. మెడలో కుడి భుజానికి తీవ్రమైనటువంటి రక్తస్రావం జరిగి ప్రాణాపాయ స్థితి ఏర్పడిన సందర్భంలోనూ వీరోచితంగా పోరాడిన ఘట్టాలను కళ్ళ కట్టినట్టుగా ఈ పుస్తకంలో వివరించారని పేర్కొన్నారు. హిందీ నుంచి తెలుగులోకి పుస్తకాన్ని అనువదించిన తాడేపల్లి హనుమాన్ ప్రసాద్ సైతం ప్రసంగించారు. వనవాసీ కళ్యాణ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి శివరాంజీ, నరసింహ రెడ్డి , చలపతి , భాగ్యనగర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజయమ్మ జడ్జిగా ఎలా ఉంటారు..

(మొదటి పేజీ తరువాయి)



సోమవారం పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. వైసీపీ వద్దు అని వెళ్లిపోయిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఇప్పుడు ఉన్నట్టుండి పెద్ద మనిషి అవతారం ఎందుకు ఎత్తారని పేర్ని నాని నిలదీశారు. బాలినేని విషయంలో ఇప్పుడు అవసరాల కోసం చేసే రాజకీయాలే కనిపిస్తున్నాయని విమర్శించారు. బాలినేని రాజకీయాల కోసం ఏదైనా మాట్లాడతారని అన్నారు. ఇప్పుడు జనసేనలో ఉన్నందున ఆ పార్టీలైన్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజల ఆస్తులను అమ్మడంలో చంద్రబాబు దిట్ట అని పేర్ని నాని అన్నారు. సంపద సృష్టించడం దేవుడెరుగు.. సృష్టించిన సంపదను కూడా తెగనమ్ముతున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత45వేల కోట్ల అప్పులు తెచ్చారని విమర్శించారు.ప్రభుత్వ ఆస్తులను దొడ్డిదారిన తన వారికి చంద్రబాబు దోచిపెట్టే కార్యక్రమం చేపట్టారని అన్నారు.

## ఫాంహౌస్ ఘటన వెనుక కుట్ర ఉంది.. హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..

(మొదటి పేజీ తరువాయి)

విజన్ లేదంటూ హరీష్ రావు పేర్కొన్నారు. రేవంత్ సొంత నియోజకవర్గంలో కూడా ప్రజలు రోడ్డెక్కుతున్నారన్నారు. బండి సంజయ్ తనస్థాయికి తగ్గించుకుని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలకు భయపడదన్నారు. హత్యా రాజకీయాలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీనే రోడ్డు మీదకొచ్చారని, పోలీసుల మీదనే నిర్బంధాలు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డిది అంటూ హరీష్ రావు పేర్కొన్నారు. పోలీసులే రోడ్డు మీదకు రావటం చరిత్రలో మెదటసారని.. వివరించారు. రుణమాఫీపై ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి తనను బాడీ షేమింగ్ చేశారని.. సీఎం వికృతమైన వైఖరిని చూస్తు ప్రజలు విస్తుపోతున్నారన్నారు. ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు కాదు.. 20వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని రాహుల్ గాంధీని తీసుకొని అశోక్ నగర్ కు వచ్చే దమ్ము రేవంత్ కు ఉందా? అంటూ హరీష్ రావు ప్రశ్నించారు. 15వేలు సంగతి అటుంచితే.. ఉన్న పది వేల రైతుబంధు కూడా లేకుండా చేసిన ఘనత రేవంత్ ది అంటూ ఎద్దేవా చేశారు.

# దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా?: కేటీఆర్



రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోశించడం తెలియని అమాయకులైనందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. 'దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా? కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!! రాజకీయాలపై పెట్టిన దృష్టి%% ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు? రైతులంటే ఎందుకంత అలుసు? మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోశించడం తెలియని అమాయకులైనందుకా? రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి..దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి..' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# తమిళ రాజకీయాల్లో సంచలనంగా విజయ్ పార్టీ



తమిళ స్టార్ హీరో విజయ్ ఆదివారం నిర్వహించిన తన పార్టీ మొదటి బహిరంగ సభ తమిళ రాజకీయాల్లో కొత్త చర్చలకు తెరతీసింది. 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా తన తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీని విజయ్ సిద్ధం చేస్తున్నారు. తమిళ రాజకీయాల్లో గత అర్ధ శతాబ్దంగా డీఎంకే, అన్నా డీఎంకే మధ్యనే పోటీ కొనసాగుతూ వచ్చింది. అయితే, జయలలిత మరణంతో అన్నా డీఎంకే పూర్తిగా బలహీన పడింది. బీజేపీతో పాటు పలు చిన్న పార్టీలు డీఎంకేకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు ప్రయత్నించినా లోక్‌సభ ఎన్నికల్లో వాటి ప్రభావం పెద్దగా కనిపించలేదు. దీంతో ప్రస్తుతం అధికార డీఎంకేను ఎదుర్కొనే ప్రత్యామ్నాయం లేని రాజకీయ శూన్యత తమిళ రాజకీయాల్లో ఉంది. సరిగ్గా ఈ విషయాన్ని గుర్తించిన విజయ్.. డీఎంకేకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు, అన్నా డీఎంకే స్థానాన్ని భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. సినీ రంగానికి చెందిన వారిని రాజకీయంగా ఆదరించడం తమిళనాడులో కొత్తేమీ కాదు. ఒకప్పటి ప్రముఖ నటుడు ఎంజీ రామచంద్రన్ సినీ నేపథ్యం నుంచి వచ్చి అన్నా డీఎంకే పార్టీని స్థాపించి విజయవంతమయ్యారు. మాజీ ముఖ్యమంత్రులు కరుణానిధి, జయలలితకు సైతం సినీ నేపథ్యం ఉంది. సినీ ప్రముఖులను ఆదరించడమే కాదు తిరస్కరించిన చరిత్ర కూడా తమిళులకు ఉంది. విజయ్‌కాంత్, కమల్ హాసన్ లాంటి హీరోలు రాజకీయంగా రాణించలేకపోయారు. ఈ నేపథ్యంలో విజయ్ మరో ఎంజీఆర్ అవుతారా? లేదా విజయ్‌కాంత్, కమల్ హాసన్‌లా మిగిలిపోతారా? అనేది మరో 18 నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలు తేల్చేయనున్నాయి. తమిళనాడులో దశాబ్దాలుగా ద్రావిడవాద రాజకీయాలే రాజ్యమేలుతున్నాయి. ఈవీ రామస్వామి పెరియార్, అన్నాదురై సిద్ధాంతాలు, ఆశయాల ఆధారంగా పార్టీలు నడుస్తున్నాయి. ఈ విషయంలో విజయ్ కొంత భిన్నమైన సిద్ధాంతాన్ని ఎంచుకున్నారు. తనకు ద్రావిడవాదం, జాతీయవాదం రెండు కళ్ల లాంటివని విజయ్ ప్రకటించారు. పెరియార్, కే కామరాజ్, బీఆర్ అంబేద్కర్ వంటి నాయకుల ఆలోచనలే తనకు స్ఫూర్తి అని చెప్పినప్పటికీ తనది నాస్తికవాదం కాదని విజయ్ స్పష్టం చేశారు. తద్వారా ద్రావిడవాదం, నాస్తికత్వాన్ని నమ్ముకునే డీఎంకేకు, జాతీయవాదం, మతాన్ని నమ్ముకునే బీజేపీకి భిన్నంగా విజయ్ వెళ్తున్నారు. ఈ కొత్త వాదానికి తమిళుల ఆదరణ లభిస్తుందా అనేది చూడాల్సి ఉంది.

# వాగ్దేవి అభిమతం సమాజ హితం





## సేవా కార్యక్రమాలలో సాటి లేని మేటి వాగ్దేవి వనిత క్లబ్

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)

ఉగాది పర్వదినం రోజున కరీంనగర్ లో ప్రారంభమైన వాగ్దేవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఆరు నెలల్లోనే 70 కిపైగా కార్యక్రమాలు నిర్వహించి పలువురి ప్రశంసలు పొందుతోంది.

- వాగ్దేవి వనిత క్లబ్ కరీంనగర్ నిర్వహించిన విశిష్ట కార్యక్రమాలు సమాజ హితాన్ని చాటి చెబుతున్నాయి.
- ఎన్నికల సమయంలో ఓటు విలువ తెలిపే కరపత్రాన్ని ముద్రించి అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ కు పంచి ఓటు పట్ల అవగాహన, చైతన్యాన్ని కలిగించారు.
- వాగ్దేవి వనితా క్లబ్ చేపట్టిన మరొక విశిష్ట కార్యక్రమం పున్నమి రోజు కుంకుమ పూజ. "పున్నమి రోజు కుంకుమ పూజ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి వివిధ ఆలయాలలో క్లబ్ సభ్యులచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.
- అలాగే అంగన్వాడి నిర్వహించిన బాలామృతం సీమంతం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు. శ్రీ రామ నవమి రోజున సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి బంగారు పుస్తెలు మట్టెలు స్థానిక వావిలాలపల్లి రామాలయంలో అందజేశారు. అలాగే సారెను అమ్మవారికి సమర్పించారు.
- క్లబ్బు పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం ఉగాది రోజున జరిగిన సందర్భంగా పంచాంగ శ్రవణం, సేవా కార్యక్రమంలో భాగంగా బియ్యం పంపిణీ చేశారు.
- వాసవి అమ్మవారి జయంతి సందర్భంగా ప్రతి వారం వాసవి మాత జీవిత చరిత్ర పారాయణ కార్యక్రమాన్ని చేపట్టారు.
- హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
- ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వెంకట్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న బాల గోకులంలో అనాధ బాలలకు డిక్షనరీలను అందజేశారు.
- మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాతృ పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వాసవి మాత జయంతి సందర్భంగా మేళ తాళాలతో మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు.

- వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో వంట సామాను వితరణ చేశారు. ఆలయాల సందర్శనల్లో భాగంగా కొండపాక అష్టాదశ శక్తి పీఠాల టెంపుల్, కాసంపేట మనసా దేవి ఆలయ సందర్శన, పారువెళ్ల లక్ష్మీ గణపతి ఆలయ సందర్శన కోసం క్లబ్ సభ్యులను తీసుకువెళ్లారు.
- అపోలో హాస్పిటల్ వారి సహకారంతో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.
- మొక్కలు నాటే కార్యక్రమాన్ని క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడంతోపాటు ఇతర క్లబ్ సభ్యులకు మొక్కలను అందజేశారు.
- లక్ష్మీ గణేశా చండి గోసేవ ట్రస్ట్ వారు నిర్వహించే గోశాలలో పితృ దోష పరిహార పూజ కార్యక్రమాన్ని క్లబ్ సభ్యులతో నిర్వహించారు.
- విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ చేశారు.

మున్సిపల్ కార్మికులకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువుల వితరణ కార్యక్రమాన్ని క్లబ్ పక్షాన ప్రత్యేకంగా నిర్వహించారు.

- ఉదయాస్తమాన సేవల కార్యక్రమంలో భాగంగా వాసవి అమ్మవారి ఆలయంలో పావు కిలో వెండి సమర్పించడంతో పాటు ఒక తోపుడు బండి ఇచ్చారు. అంధుల ప్రభుత్వ పాఠశాలలో బ్లైండ్ స్టిక్స్ అందజేశారు. పాఠశాల పిల్లలకు నోట్బుక్ లు, కంపాస్ బాక్సులు అందజేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కి మాస్కులు అందజేశారు.
- అంబేద్కర్ స్టేడియంలో క్లబ్ సభ్యులకు చెస్ మరియు బ్యాడ్మింటన్ షటిల్ పోటీలు నిర్వహించారు.
- ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
- డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వైద్యులను సన్మానించారు.
- ఆషాడ మాసం మెహందీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.
- స్థానిక సాత్విక హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మహిళా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
- పూరి జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రసాదాలు సమర్పించారు. స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పూర్వ అధ్యక్షురాళ్ళను సన్మానించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
- గీతా మందిరంలో జరిగిన కోటికుంకుమార్చనలో క్లబ్ సభ్యులు దాదాపు 40 మంది పాల్గొన్నారు.
- స్థానిక ధనగర్ వాడి ప్రాథమిక పాఠశాలలో ఎలక్ట్రిక్ బెల్, నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ, ప్లేట్స్ వితరణ మరియు వాటర్ ట్యాంక్ అందజేశారు. అలాగే మహిళా మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు.
- నియో హెల్పింగ్ హాండ్స్ అనాధ పిల్లల ఆశ్రమంలో పిల్లలకు నోట్ బుక్స్ బిస్కెట్లు ప్యాకెట్స్ పంచారు. రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సదస్సును ఘనంగా నిర్వహించి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని సరస్వతి గారి ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు.
- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ధనగర్ వాడి పాఠశాలలో మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. వాసవి వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులను సన్మానించారు.
- వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుల పంపిణీ చేశారు. ఫిలిం భవన్ లో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించి ఇంజనీర్లను సన్మానించారు. ప్రకృతి పర్యావరణ సంరక్షణ కోసం చెట్లను పెంచే కార్యక్రమంలో భాగంగా
- పాఠశాల విద్యార్థులచే సీడ్ బాల్స్ ఆరువేలకు పైగా తయారు చేసి ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పేదలకు బ్లాంకెట్లను పంపిణీ చేసారు.
- బతుకమ్మ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యానికి నడక ప్రాధాన్యతను తెలియజేస్తూ అంబేద్కర్ స్టేడియంలో వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు.
- క్లబ్ అధ్యక్షురాలుగా మాడిశెట్టి ఉమాదేవి ప్రధాన కార్యదర్శిగా ఎం స్వరూప బాధ్యతలు నిర్వహిస్తూ తమదైన సృజనాత్మక కార్యక్రమాలను చేపట్టి పలువురి ప్రశంసలు పొందుతున్నారు.







## కోప్రి పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానం నుంచి మహారాష్ట్ర సీఎం నామినేషన్..

మహారాష్ట్ర ముఖ్యమంత్రి, షిండే వర్గం శివసేన పార్టీ అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే కోప్రీ-పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, కుటుంబసభ్యులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన ఆయన.. అక్కడ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. మహారాష్ట్రలో నవంబర్ 20న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే నామినేషన్‌ల పర్వం మొదలైంది. వివిధ పార్టీల అభ్యర్థులు ఆయా పార్టీలు తమకు కేటాయించిన స్థానాల్లో నామినేషన్‌లు దాఖలు చేస్తున్నారు. వీరికి తోడు పలువురు స్వతంత్రులుగా కూడా పోటీ చేస్తున్నారు. కాగా మహారాష్ట్రలో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటముల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. బీజేపీ, షిండే వర్గం శివసేన, అజిత్‌పవార్ వర్గం ఎన్సీపీ మహాయుతి కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. అదేవిధంగా ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన, కాంగ్రెస్, శరద్‌పవార్ వర్గం ఎన్సీపీ మహా వికాస్ అఘాడీ కూటమిలో ప్రధాన పార్టీలుగా కొనసాగుతున్నాయి.

## దన్వర్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన జార్ఖండ్ బీజేపీ అధ్యక్షుడు మరాండీ

జార్ఖండ్ లో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం జోరందుకున్నది. పోలింగ్‌కు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉండటంతో నామినేషన్‌ల పర్వం కొనసాగుతోంది. వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్‌లు వేయడంలో బిజీబిజీగా ఉన్నారు. ఇవాళ మధ్యాహ్నం జార?ండ్ బీజేపీ అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ కూడా నామినేషన్ దాఖలు చేశారు. గిరిధ్ జిల్లాలోని దన్వర్ అసెంబ్లీ స్థానం నుంచి బాబూలాల్ మరాండీ నామినేషన్ వేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లిన ఆయన.. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. జార?ండ్‌లో నవంబర్ 13న తొలి విడత, నవంబర్ 20న



రెండో విడత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుపై మీటింగ్.. విపక్ష ఎంపీల వాకౌట్

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై ఇవాళ జాయింట్ కమిటీ మీటింగ నిర్వహించింది. అయితే ఆ సమావేశం నుంచి అనేక మంది విపక్ష నేతలు వాకౌట్ చేశారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు సమర్పించిన ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఎంపీలు ఆ సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఢిల్లీ ప్రభుత్వ అనుమతి లేకుండానే.. ఢిల్లీ వక్ఫ్ బోర్డు అడ్మినిస్ట్రేటర్ మీటింగ్‌లో ప్రజెంటేషన్ ఇచ్చినట్లు ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్, డీఎంకే ఎంపీ మొహమ్మద్ అబ్దుల్లా, కాంగ్రెస్ ఎంపీ నసీర్ హుస్సేన్, మొహమ్మద్ జావెద్.. మీటింగ్ నుంచి వాకౌట్ చేశారు. ముఖ్యమంత్రి అనుమతి లేకుండానే వక్ఫ్ బోర్డు రిపోర్టును



మార్చేశారని ఎంసీడీ కమీషనర్, ఢిల్లీ వక్ఫ్ బోర్డు అడ్మినిస్ట్రేటర్ అశ్విని కుమార్‌పై విపక్షాలు ఆరోపణలు చేశాయి.




## మా నాన్న చనిపోయిన బాధతో సల్మాన్ నిద్రపోవడం లేదు : జిషాన్ సిద్ధిఖీ

తన తండ్రి బాబా సిద్ధిఖీ దారుణ హత్యతో బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ తీవ్ర కుంగుబాటుకు గురయ్యారని సిద్ధిఖీ కుమారుడు జిషాన్ సిద్ధిఖీ తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో సల్మాన్ తమ కుటుంబానికి ఎంతో అండగా నిలిచారన్నారు. ప్రతిరోజూ ఫోన్ చేసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారని, తమకెంతో ధైర్యాన్ని ఇస్తున్నారని చెప్పారు. 'నా తండ్రితో సల్మాన్‌ఖాన్‌కు మంచి అనుబంధం ఉంది. ఆయన మరణంతో సల్మాన్ తీవ్ర మనోవేదనకు గురయ్యారు. మా కుటుంబానికి సపోర్ట్‌గా నిలిచారు. మాకెంతో ధైర్యాన్ని ఇచ్చారు. నాన్న మరణం తర్వాత బాధతో ఆయనకు నిద్రపట్టడం లేదు. ప్రతిరోజూ రాత్రి నాకు ఫోన్ చేస్తుంటారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటారు. నా తండ్రితో తనకున్న అనుబంధం గురించి చెబుతుంటారు' అని జిషాన్ తెలిపారు. సినీ కుటుంబానికి చెందిన వారందరితో తన తండ్రికి స్నేహం ఉందని చెప్పారు. వాళ్లందరూ తనకు కుటుంబంతో సమానం అన్నారు.ముంబైలోని బాంద్రా కార్యాలయం వద్ద ఉండగా ముగ్గురు దుండగులు బాబా సిద్ధిఖీపై మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన ఆయనను లీలావతి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. హత్య చేసింది తామేనని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. ఈ హత్యకు నిందితులు వరుసగా 10 సార్లు ప్రయత్నించారని విచారణలో వెల్లడైంది. సిద్ధిఖీ హత్య గురించి తెలిసిన వెంటనే సల్మాన్ షూటింగ్స్ రద్దు చేసుకుని వచ్చారు. మరోవైపు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు ఎదురవుతున్నాయి.





## మహారాష్ట్ర ఎన్నికలకు 25 మందితో బీజేపీ మూడో జాబితా.. నానా పటోలేపై అవినాష్ బ్రహ్మంకర్ పోటీ

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మూడో జాబితాను బీజేపీ విడుదల చేసింది. 25 మంది అభ్యర్థుల లిస్ట్‌ను సోమవారం ప్రకటించింది. ముంబైలోని మూడు సీట్లలో పోటీ చేసే వారి పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఘట్‌కోపర్ ఈస్ట్ నుంచి పరాగ్ షా, వెర్సోనా నుంచి భారతి లవేకర్, బోరివాలి నుంచి సంజయ్ ఉపాధ్యాయ్‌ను ముంబై నుంచి పోటీకి నిలిపింది. కాగా, మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలేపై స్థానిక నేత అవినాష్ బ్రహ్మంకర్‌ను బీజేపీ బరిలోకి దించింది. అస్తి స్థానం నుంచి సురేష్ ధాస్, మల్షిరాస్ నుంచి సత్పుటే, లాతూర్ సిటీ నుంచి అర్చన చకుర్కర్, వాసాయి నుంచి స్నేహ దుబే, డెగ్లూర్ నుంచి జితేష్ అంతపుర్కర్, సావ్నర్ నుంచి ఆశిష్ దేశ్ ముఖ్ వంటి ప్రముఖ నేతలు బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేయనున్నారు. మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల జాబితాలను విడుదల చేయడంలో బీజేపీ ముందున్నది. గత వారం విడుదల చేసిన తొలి జాబితాలో అత్యధికంగా 99 మంది అభ్యర్థులున్నారు. శనివారం రిలీజ్ చేసిన రెండో జాబితాలో 22 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. మహారాష్ట్ర అసెంబ్లీలోని 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది. నవంబర్ 23న జార?ండ్‌తోపాటు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.



## ఎమ్మెల్యే పదవికి మహారాష్ట్ర మాజీ సీఎం నామినేషన్.. ఎక్కడి నుంచి అంటే..!

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పృథ్వీరాజ్ చవాన్ కరాద్ సౌత్ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గానికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లిన పృథ్వీరాజ్ చవాన్.. రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. కాగా మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల్లో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జార?ండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా.. మహారాష్ట్రలోని 288 స్థానాలకు ఒకే విడతలో నవంబర్ 20 పోలింగ్ నిర్వహించనున్నారు. రెండు రాష్ట్రాల్లో ఈ నెల 23న ఓట్లను లెక్కించి, ఫలితాలను వెల్లడించనున్నారు. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య ప్రధాన పోటీ నెలకొని ఉంది. మొత్తం ఆరు ప్రధాన పార్టీలు రెండు కూటములుగా ఏర్పడి పోటీపడుతున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఒక్కటిగా ఉన్న శివసేన, ఎన్సీపీ పార్టీలు చీలకల వల్ల ఈ సారి రెండేసి పార్టీలుగా మారాయి. ఏక్‌నాథ్ షిండే శివసేనను, అజిత్‌పవార్ ఎన్సీపీని చీల్చారు.

## 'కశ్మీర్ ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేస్తా'.. తీహార్ జైలులో లొంగిపోయిన ఎంపీ ఇంజినీర్ రషీద్

జమ్ముకశ్మీర్ ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని బారాముల్లా ఎంపీ షేక్ అబ్దుల్ రషీద్ తెలిపారు. సమస్యలపై ప్రజాస్వామ్యయుతంగా పోరాడతానని చెప్పారు. ఉగ్రవాద నిధుల కేసులో మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో తీహార్ జైలులో సోమవారం లొంగిపోయారు. ఇంజినీర్ రషీద్‌గా పేరొందిన ఆయన దీనికి ముందు మీడియాతో మాట్లాడారు. 'కశ్మీర్ ప్రజల కోసం ప్రాణాలర్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మేం ఏ తప్పు చేయలేదు. మాకు న్యాయం జరుగుతుంది. జైల్లో ఉన్నా, ఇంట్లో ఉన్నా కశ్మీర్‌లో శాంతి, ప్రజల సంక్షేమం కోసం గౌరవంగా మాట్లాడుతాం. మేం ఎవరికీ లొంగిపోం' అని అన్నారు.



## ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డా. గురువారెడ్డి

**ఎండపల్లి, అక్టోబర్ 28( ప్రజా తీర్పు ప్రతినిధి )**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్( ఐఎంఏ ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన డా. డి. గురువారెడ్డి (సూర్య నర్సింగ్ హెూమ్, జగిత్యాల) నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ కోఠి లోని ఐఎంఏ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐఎంఏ సభ్యులందరూ డా. డి. గురువారెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని, రాష్ట్ర అధ్యక్షుడు పి.కిషన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐఎంఏ సభ్యులు డా.కె. రవీందర్ రెడ్డి, డా.కాళీ ప్రసాద్ రావు, డా. కారు రవీందర్ రెడ్డి, డా. రామ్ కిరణ్, డా. ఎంఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.డా. గురువారెడ్డి నియామకంపై జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రముఖ వైద్యులు, కొండాపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రాథమిక పశు వైద్య కేంద్ర అధికారి బాధ్యతల స్వీకరణ

**ఎండపల్లి, అక్టోబర్ 28( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని మారేడ్ పల్లి గ్రామ ప్రాథమిక పశు వైద్య అధికారిగా సోమవారం డా. బూర మనోజ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ శాఖాపురం రాజేందర్, సిబ్బంది తో పాటు గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికి, పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, బాలసాని మల్లేశం, బాలసాని అనిల్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు అల్లంల పవయ్య, అల్లంల ప్రశాంత్, ఉండేడ గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల లచ్చయ్య, ముంజంపల్లి యాదవ సంఘ నాయకుడు కాసర్ల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**ఎండపల్లి, అక్టోబర్ 28( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి గ్రామంలో 98, చెగ్యాం లో 148, తాళ్ల కొత్తపేట లో 38 పశువులకు గాలికుంటు రోగ నిరోధక టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారిణి డా. శ్రీ ప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ దూడ రవి, ముచర్ల తిరుపతి యాదవ్, బుజన్న, పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ లు ఎ.నాగరాజు, శాఖాపురం రాజేందర్, కేశబోయిన కుమార్, రాంకుమార్, కండ్లే నారాయణ. చంద్రయ్య, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 28)**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఒకే సమస్యపై ప్రజలు మళ్లీమళ్లీ దరఖాస్తులు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని, దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

**కూకట్పల్లి,అక్టోబర్ 28(ప్రజాతీర్పు)**



హైడ్రా కూల్చివేతల భయం కారణంగా కూకట్ పల్లిలో ప్రాణాలు కోల్పోయిన బుచ్చమ్మ కుటుంబాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ , శ్రీనివాస్ గౌడ్ , స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మరియు స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి తో కలిసి కేటీఆర్ పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**కేటీఆర్ కామెంట్స్**

అర్థం, పర్థం లేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు కూకట్ పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేతలు చేశారు. హైడ్రా అనే బ్లాక్ మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి...నోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడుతామంటూ భయానక వాతావారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించింది. పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకొనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. ఎక్కడ నా ఇల్లు కూలగొడుతారమోనని 52 ఇళ్ల బుచ్చమ్మ అనే మహిళ మూడు రోజులు ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్ల కుటుంబాన్ని చూస్తే బాధనిపిస్తోంది. ఎంతో కష్టపడి మా బిడ్డలకు ఉపయోగపడతదని ఇళ్లు కట్టామని బుచ్చమ్మ కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఆలోచన, ప్రణాళిక, పద్దతి లేకుండా చేశారు. వాళ్లే పర్మిషన్లు ఇచ్చి ట్యాక్స్ కట్టించుకొని వాళ్లే ఇల్లు కూలగొడుతారంట. హైడ్రా అనే సంస్థ కారణంగానే బుచ్చమ్మ బలవన్మరణం పొందారు. ఇది ఆత్మహత్య కాదు. హైడ్రా అనే అరాచక సంస్థతో రేవంత్ రెడ్డి చేయించిన హత్య మీ దిక్కుమాలిన చర్యల కారణంగా పేదలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. వేదశ్రీ అనే పాప ఏడుస్తూ పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా ఇళ్లు కూలగొట్టారు.

**ఇంత అమానవీయంగా ప్రవర్తించాలా?**

ఈ రాష్ట్రంలో పేద వాళ్లకు మాత్రమే చట్టాలున్నాయా? రేవంత్ రెడ్డి నీ అన్నకు మాత్రం ఎఫ్టీఎల్ లో ఉన్న ఇల్లుకు నోటీసులిస్తారా? పేదవాళ్లు పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా ఇల్లు కూల్చటమనేది ఇంతకంటే దిగజారిన, దిక్కుమాలిన చర్య ఏదైనా ఉంటుందా ? ఎన్నో హామీలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కడతాం, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అన్నారు. ఒక్క ఇళ్లు కట్టలేదు. కానీ ఎన్ని ఇళ్లు కూలగొట్టవో ప్రజలు గమనిస్తున్నారు. హైదరాబాద్ లో మాత్రమే కాదు ఊళ్లలో కూడా రేవంత్ రెడ్డి అరాచకం గురించి మాట్లాడుతున్నారు. నువ్వు నీ కేబినెట్ మంత్రులు ఏం చేస్తున్నారో ప్రజలంతా చూస్తున్నారు. హైడ్రా తో ఆర్థిక మంత్రికి ఏంటీ సంబంధం. ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన ఇస్తాడు. ఐదు మంది బిల్డర్ల పేరు చెబుతాడు. ఎందుకిదంతా బ్లాక్ మెయిల్ దందానా? నీ మంత్రులు, నీ తమ్ముళ్లకు ఇదే దందానా?పెద్ద పెద్ద బిల్డర్లను బెదిరించి వాళ్ల దగ్గర దందా చేసి చందాలు తీసుకోవటానినా నీ ప్రభుత్వం ఉన్నది. గరీబోళ్ల ఇళ్లు కూలగొట్టి హైడ్రా పేరుతో దందా చేస్తున్నారు. బుచ్చమ్మ గారి మరణం ఆత్మహత్య కాదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య ఈ హత్య కేసు రేవంత్ రెడ్డి పైన ఆయన హైడ్రా పైన పెట్టాలి. బుచ్చమ్మ గారి కుటుంబానికి అండగా ఉంటాం. వారికి ఆర్థిక సాయం చేశాం. హైడ్రా బాధితులందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుంది. మీకు న్యాయసాయం చేస్తుంది. రాష్ట్రం మొత్తం మీద ఇవ్వాళ అరాచకం నడుస్తోంది. గరీబోళ్ల పొట్టకొట్టే ప్రభుత్వ చర్యలపై పోరాడుతాం, న్యాయ పోరాటం కూడా చేస్తాం. గరీబోళ్లకు మేము అండగా ఉంటాం. వారికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తోడుగా ఉంటారు. హైదరాబాద్ ప్రజలు మాకు ఓటు వేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగ, కసి పెంచుకుంది. కచ్చితంగా ఈ ప్రభుత్వం మీద మనందరం తిరగబడాల్సిందే.

# దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేసి గెలువు –శేరి సతీష్ రెడ్డి



**తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్**

**తెలంగాణ ద్రోహి మాధవరం కృష్ణారావు**

**95 శాతం అభివృద్ధి చేశాను అంటున్నావు నీ ఇంట్లో నుంచి తెచ్చావా!!**

**బిజెపి, కాంగ్రెస్ ఒక్కటైతే సీఎం రేవంత్ రెడ్డి బిజెపిని ఎందుకు తిడతాడు..**

**పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఓట్లు బిజెపికి వేయించింది నిజం కాదా!**

**హైడ్రా ముసుగులో బిఆర్ఎస్ హై డ్రామా.**


**కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి.**

**కూకట్పల్లి, అక్టోబరు28(ప్రజాతీర్పు)**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో గెలవాలని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సుద్దపూస మాటలు మానుకో చెరువుల అభివృద్ధి పేరుతో చెరువు స్థలాలను మాయం చేసి, అక్రమంగా సంపాదించింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ లోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి పేరుతో వస్తే రాజీనామా చేయాలని సవాల్ విసురుతున్నావు కదా. గతంలో నీకు టిడిపి వాళ్ళు ఓట్లు వేసి గెలిపిస్తే నువ్వు కూడా అభివృద్ధి పేరుతోనే కదా టిఆర్ఎస్ పార్టీలోకి పోయావు అప్పుడు నువ్వు రాజీనామా చేసావా!!!! అసలు నీకు దమ్ముంటే గత ఎన్నికల్లో 95 శాతం అభివృద్ధి జరిగిందని ఎన్నికల్లో కెళ్ళి ప్రజలు నిన్ను నమ్మి గెలిపించారు...!!! సరే అదే మాట ఇప్పుడు చెప్పి రాజీనామా చేసి ఇప్పుడు ఎన్నికల్లోకి రా!!! ఎమ్మెల్యే పదవి కి రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. అసలు నువ్వు నమ్ముకున్న పార్టీకి మోసం చేసి టిఆర్ఎస్ లో చేరలేవా? ఇది ప్రజలకు తెలియదా? అని అన్నారు. అభివృద్ధికి విఘాతం కలిగిస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శలు చేస్తే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు భవిష్యత్తులో రాజకీయ పుట్టగతలే ఉండవని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టించి ఉద్యమకారులను అణిచివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బిజెపి కాంగ్రెస్ ఒకటేనని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కేడర్ తో బిజెపికి పని చేయించి ఓట్లు వేసి టిఆర్ఎస్ అభ్యర్థికి మోసం చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఎవరు ఏ విధంగా రాజకీయాల్లో రాణిస్తారో కాలమే నిర్ణయిస్తుంది ఇది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గమనించాలన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యునిగా బి. సునిల్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 28)**



తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యునిగా నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. సునిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికి రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గంలో చోటు దక్కడం పై నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షులు భూపతి రెడ్డి డివైస్ ఓ శ్రీకాంత్ రెడ్డి బి సునిల్ ని సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నిర్మల్ జిల్లా నర్సాపూర్ గ్రామానికి చెందిన బి. సునీల్ ను తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్య కార్యవర్గంలో (ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా) చోటు దక్కడం హర్షనియమన్నారు. ఈ సందర్భంగా వేదం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, మిత్రులు తదితరులు అభినందనలు తెలిపారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

### రైతులను ఇబ్బందులకు గురిస్తే సహించేది లేదు

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ఎండపల్లి,అక్టోబర్ 28( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎండపల్లి మండల కేంద్రంతో పాటు కొండాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సంబంధిత అధికారులు ధాన్యం తూకం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావల్సిన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతులంతా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర తో పాటు, ప్రభుత్వం అందించే సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ పొందాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, తహసిల్దార్ కె. రవి కాంత్, ఎండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి, డైరెక్టర్లు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ అనుమాల తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్లు, ఏఈఓ అలేఖ్య, నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, పొనుగోటి రామ్మోహన్ రావు, ఎండి. అభి, డి. రాజిరెడ్డి, పూదరి రమేష్, గాజుల విజయ్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కొంగల జగదీశ్వర్ రెడ్డి, బందెల ఉదయ్, సింగతి వెంకటస్వామి, మన్నె జితేందర్, పొట్లపల్లి సత్యనారాయణ రావు, మంతెన లక్ష్మణ్, తోడేటి బాలింగ్ గౌడ్, భూసారపు అశోక్ గౌడ్, రమణా రెడ్డి, మంతెన నర్సయ్య, దేవి రవీందర్, అందుర్తి గంగాధర్,పెసరు సత్తయ్య, బూరగడ్డ శ్రీనివాస్, బైకని శంకర్ యాదవ్, కాల్వ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీలు రాజకీయంగానే విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, అభివృద్ధి సాధిస్తారు....

## బి.సి.కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్.

## సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తాం.. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 28)**

జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగం, ఆర్థిక, సామాజిక అభివృద్ధి, సాధికారత సాధించే దిశగా రిజర్వేషన్ల అమలుకు సమగ్ర సర్వే చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. సోమవారం ఆదిలాబాద్ లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా అధికారులు, వివిధ బీసీ కుల సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్, సభ్యులు రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీలు రాజకీయంగానే విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, అభివృద్ధి సాధిస్తారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీసీ జనాభాకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పౌరుల అభ్యర్థనలు, సూచనలు కమిషన్ బృందం స్వీకరించారు. వివిధ బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయం, సూచనను పరిశీలించి పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇంకనూ ఎవరైనా తమ అభిప్రాయాలు, వినతులు సమర్పించలానుకుంటే నవంబర్ 13, సాయంత్రం 5 గంటల వరకు నేరుగాను, ఉత్తరాల ద్వారానూ హైదరాబాదు లోని తమ కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సర్వే జరగనుందని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజాభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. చేపట్టనున్న సమగ్ర సర్వేకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ బహిరంగ విచారణ కార్యక్రమాన్ని విజయవంతానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందికి బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే హైదరాబాదులో బీసీ కుల గణన ప్రక్రియ నిర్వహణకు అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తయిన వెంటనే అధికారులు జిల్లా స్థాయిలో అధికారులకు శిక్షణను ఇస్తారన్నారు. ఇంకనూ ప్రజలు తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేయాలకునే వారు జిల్లా నోడల్ అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చునని తెలిపారు. సమగ్ర సర్వేకు సంబంధించి జిల్లా కేంద్రాలలోని కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ బహిరంగ విచారణ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు రాజార్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ శ్యామల, ఉమ్మడి జిల్లాల అధికారులు, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వాఖ్యలు

**కూకట్పల్లి, అక్టోబర్ 28(ప్రజాతీర్పు)**

ప్రభుత్వానికి అభివృధి చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు కేటీఆర్ హైదారాబాద్ నగరాన్ని అభివృధి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తుంది. కేసీఆర్ కుటుంబాన్ని రాజకీయంగా ఎదురుకొనే దమ్ము లేక ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు ఇంట్లో కుటుంబ సభ్యులు పార్టీ చేసుకుంటే రేవ్ పార్టీ అంటారు...డ్రగ్స్ దొరికాయ్ అంటారు ...పోలీసుల భార్యలు న్యాయంచేయాలని రోడ్లపై ధర్నాలు చేస్తే బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి కనపడదుఇంట్లో కుటుంబ సభ్యులు పార్టీ చేసుకుంటే మాత్రం గంటలోనే ప్రెస్ మీట్ లు పెట్టీ తిట్టడంకాంగ్రెస్ బిజెపి పార్టీల వైఖరి ఒక్కటే బిఆర్ఎస్ పార్టీపై గుడ్డ కాల్చి వేయడంకాంగ్రెస్ బిజెపి పార్టీల డ్రామాలుప్రజలకు అందరూ చూస్తున్నారు ప్రజలు బుద్ధి చెప్పుతారుప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలను రాజీనామా చేపియండి మళ్ళీ ఎన్నికలు పెడితే ఏ పార్టీకి ప్రజలు తీర్పు చెపుతారో అర్థం అవుతుంది

## రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంఘనాయకులు.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్) అక్టోబర్ 28)**

రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను నిర్మల్ జిల్లా బీసీ సంఘంనాయకులు,తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపోశెట్టి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగ బీసీ కుల గణన పై అవగాహన సదస్సులకై పర్యటనలో భాగంగా రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లుతూ, బాసరలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్, జిల్లా బీసీ కులాల హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ సుంకెటపోశెట్టి ఆయనను మహాత్మ జ్యోతిబాపులే మేమాంటోనూ ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా సంకట పోశెట్టి వారితో మాట్లాడుతు బీసీ ఉప కులాల వారికోసం సకల సామజిక రంగాల్లో అభివృద్ధి కోసం కృషి, చేయాలనీ కోరారు. ఈవిషయం పై చైర్ పర్సన్ సానుకూలంగా, స్పందించి బీసీ ల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో నిర్మల్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ అక్టోబర్ 28**

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలు నందు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ప్రజలు,యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరం లోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,గర్భిణీ స్త్రీలకు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది మరియు స్థానికులకు పండ్లను, బిస్కెట్ ప్యాకెట్లను పంచారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సిఐలు,ఎస్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు,కృష్ణారావు మరియు ఎస్సైలుపాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేపట్టిన ఎస్ఐ రాజ్ కుమార్...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 28**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పెండింగ్ చలానాలు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు చేపట్టిన ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ మీ వాహనాలకు పెండింగ్లో ఉన్న చలానాలు కట్టి మందు తాగి డ్రైవ్ చేయొద్దని ఒకవేళ మందు తాగి డ్రైవింగ్ చేస్తే జరగరానిది, ఏదైనా జరిగితే, మీ కుటుంబ సభ్యులకు దిక్కెవురని, ఆలోచించి యువత, వాహనాలు నడపాలి, కంపల్సరీ హెల్మెట్ ధరించాలి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి మీ వాహనాలకు కాగితాలన్నీ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి, యువత మద్యానికి, బానిసలు కావద్దని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకొని మీ తల్లిదండ్రుల కలలను నిజం చెయ్యండి యువతకు సందేశం ఇచ్చారు, అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే వచ్చి రాని డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కావున మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..





## ఆడపడుచులకు దీపావళి కానుక

## కేఎల్ఆర్ చేతుల మీదుగా పంపిణీ

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ యాదగిరి)...**

తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీ ఆడపడుచులకు కేఎల్ఆర్... దీపావళి కానుక అందజేశారు. మైనార్టీ చైర్మన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, ఆహార పదార్థాలు, చీరెలను పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కేఎల్ఆర్ సహా దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... పేదలకు మానవతా దృక్పథంతో సరుకులు పంపిణీ చేయడం సంతోషం అన్నారు. ప్రతీ నాయకుడు, కార్యకర్త, కార్పొరేట్ సంస్థలు పండుగలకు వెస్ట్ ఖర్చులు చేయకుండా... బస్తీల్లో సేవ కార్యక్రమాలు చేస్తే పేదరికం పోతుందన్నారు. తనతో పాటు ఇతర నాయకులతో వస్త్రాలు పంపిణీ చేయించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.



## జిన్నారం మండలంలోని వావిలాల్ మరియు సొల్కపల్లి గ్రామాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిన్నారం మండల వ్యవసాయ అధికారి రఘునాథ్

**పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని వావిలాల్ మరియు సొల్కపల్లి గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిన్నారం మండల వ్యవసాయ శాఖ అధికారి రఘునాథ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్ మరియు నాయకులు మాదారం రాజు గౌడ్ కొనింటి మహేష్ విజయభాస్కరెడ్డి పట్నం శీను పుట్టి భాస్కర్ జింకల రవి నాకీర్తి రమేష్ సుధాకర్ జింక రవి రాజు వెంకటేష్ తదితర నాయకులు రైతులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (71) ఫిర్యాదులు

**మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజా తీర్పు ప్రతినిధి :-**

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (71) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## మూడు వేల అడుగులతో రక్తపోటు నియంత్రణ

వాషింగ్టన్ : రోజుకు మూడువేల అడుగులు వేస్తే రక్తపోటు నియంత్రణలో ఉంటుందని, అధిక రక్తపోటును తగ్గించవచ్చని తాజా అధ్యయనం కనుగొంది. రక్తపోటు నిపుణుడు అయిన పెస్కాటెల్లో.. అయోవా స్టేట్ యూనివర్సిటీలో డక్ చున్ లీ ల్యాబ్‌లో ఎలిజబెత్ లెఫెర్ట్స్ అనే మరికొంతమంది పరిశోధకులతో కలిసి ఈ అధ్యయనం చేశారు. రక్తపోటుకు సంబంధించి వారు చేసిన ఈ పరిశోధన జర్నల్ ఆఫ్ కార్డియోవాస్కులర్ డెవలప్‌మెంట్ అండ్ డిసీజ్‌లో ప్రచురితమైంది. వయసుపైబడిన వారు అధిక రక్తపోటుతో బాధపడుతుంటారు. వీరు ఈ వయసులో రోజూ చేసే వాకింగ్ సమయాన్ని పెంచడం వల్ల వారికి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయా లేదా అన్న కోణంలో ఈ పరిశోధన చేశారు. అయితే తాజా అధ్యయనానికి ముందు రోజుకు సగటున నాలుగు వేల అడుగులు వేసిన వృద్ధులపై అధ్యయనం చేశారు. అయితే నాలుగువేల అడుగులు అంటే మరీ ఎక్కువ సమయం పడుతుండటంతో ఎక్కువ శారీరక శ్రమ వల్ల వారు అలసటకు గురయ్యే అవకాశం ఉంది. అందుకని రక్తపోటు నియంత్రణకు రోజుకు సగటున 3 వేల అడుగులు నడవడం సహేతుక లక్ష్యమని పరిశోధకులు నిర్ణయించారు.



## డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల ఆందోళన

జనాభా లెక్కల వివరాలు వెలువడిన తరువాత 2026 నాటికి జరగాల్సిన డీలిమిటేషన్ కసరత్తుతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందో లేదో చూడాలి. ఉత్తరాది రాష్ట్రాల మాదిరి కాకుండా జనాభా నియంత్రణలో విజయం సాధించినందున తమ రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలను కోల్పోయే అవకాశం ఉందని, తద్వారా తమ రాజకీయ పలుకుబడిపై దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త డేటాతో డీలిమిటేషన్ నిర్వహిస్తే దక్షిణాది రాష్ట్రాలు ప్రస్తుత నియోజకవర్గాల కంటే తక్కువ సంఖ్యలో పార్లమెంటు స్థానాలను పొందవచ్చని వారు భావిస్తున్నారు. మరోవైపు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం '2026 తరువాత జరిగిన మొదటి జనాభా లెక్కల సంబంధిత గణాంకాలు ప్రచురించబడే వరకు, అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ల కేటాయింపు జరగదు. 1971 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలకు తిరిగి సర్దుబాటు చేశారు' అని పేర్కొంది. జనాభా గణనను 2025లో నిర్వహించి, 2026లో డేటాను ప్రచురించినట్లయితే, 2025 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ కసరత్తు చేయడం సాధ్యం కాదు. అలా జరిగితే ఆర్టికల్ 82ను సవరించాలని మరికొంత మంది నిపుణులు చెబుతున్నారు. 'డీలిమిటేషన్‌పై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఈ అంశాలన్నింటినీ పరిశీలించాల్సి ఉంటుంది' అని ఆయా వర్గాలు తెలిపాయి.

**ఏయే ప్రశ్నలంటే?**

జనాభా గణన ప్రక్రియలో ప్రతి కుటుంబానికి అడిగే 31 ప్రశ్నల్లో సాధారణంగా కుటుంబంలో నివసించే వ్యక్తుల సంఖ్య, కుటుంబ పెద్ద మహిళా? కాదా?, కుటుంబంలో ప్రత్యేకంగా నివాసం ఉండే గదుల సంఖ్య, వివాహిత జంటలు ఇతరులతోపాటు ఇంటిలో నివసిస్తున్నారనే ప్రశ్నలు ఉంటాయి. ఒక కుటుంబానికి టెలిఫోన్, ఇంటర్నెట్ కనెక్షన్, మొబైల్ లేదా స్మార్ట్‌ఫోన్, సైకిల్, స్కూటర్ లేదా మోటార్‌సైకిల్ లేదా మోపెడ్ ఉందా? వారు కారు, జీప్ లేదా వ్యాన్ కలిగి ఉన్నారా? అని కూడా ప్రశ్నలు ఉంటాయి. పౌరులు ఇంట్లో తినే తృణధాన్యాలు ఏమిటి, తాగునీటికి ప్రధాన వనరులు, ప్రధాన వెలుతురు, మరుగుదొడ్లు ఉన్నాయా?, మరుగుదొడ్డి రకం, వ్యర్థ జలాల అవుట్‌లెట్, స్నానపు సౌకర్యాల లభ్యత, వంటగది, ఎల్‌పిజి, పిఎన్‌జి కనెక్షన్, వంట కోసం ఉపయోగించే ప్రధాన ఇంధనం, రేడియో, ట్రాన్సిస్టర్, టెలివిజన్ లభ్యత మొదలైన వాటి గురించి కూడా అడుగుతారు.

**2011 జనాభా లెక్కల అంశాలు**

భారతదేశ జనాభా గణన ప్రతి దశాబ్దానికి నమోదవుతుంది. మొదటిది 1872లో జరిగింది. స్వాతంత్ర్యం తరువాత మొదటి జనాభా గణన 1951లో జరగ్గా, చివరిది 2011లో జరిగింది. 2011 డేటా ప్రకారం, దేశం మొత్తం జనాభా 121 కోట్లు, లింగ నిష్పత్తి 1,000 పురుషులకు 940 స్త్రీలు, అక్షరాస్యత రేటు 74.04 శాతం, 2001 నుండి 2011 వరకు జనాభా పెరుగుదల 17.64 శాతం ఉంది. జనాభాలో మొత్తం 68.84 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. 31.16 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. దేశంలో 28 రాష్ట్రాలు, ఏడు కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ దాదాపు 20 కోట్ల జనాభాతో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా నమోదైంది. 64,429 జనాభాతో అతి తక్కువ జనాభా కలిగిన కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్ నమోదైంది. రాజస్థాన్ 3,42,239 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో భౌగోళికంగా అతిపెద్ద రాష్ట్రం కాగా, గోవా 3,702 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో అతి చిన్న రాష్ట్రంగా నమోదైంది.

## వచ్చే ఏడాదే జనగణన !

న్యూఢిల్లీ : జనగణనను వచ్చే ఏడాది నుంచి చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. జనాభా లెక్కల సేకరణను మోడీ ప్రభుత్వం మూడేళ్లుగా నాన్చుతున్న సంగతి తెలిసిందే. జనాభా లెక్కలు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్‌పిఆర్)ని నవీకరించే పని 2025 ప్రారంభంలో ప్రారంభిస్తే 2026 నాటికి గానీ డేటా రాకపోవచ్చు. దీంతో భవిష్యత్ జనాభా లెక్కల సేకరణ షెడ్యూల్ మారిపోతుంది. తదుపరి సెన్సస్ 2031కి బదులు 2035లో చేపడతారు. జనాభా లెక్కలకు 31 ప్రశ్నలు సాధారణ జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలా వద్దా అనే విషయమై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. జనాభా లెక్కల సేకరణ 1951 నుండి ప్రతి 10 సంవత్సరాలకొకసారి క్రమం తప్పకుండా నిర్వహించబడుతూ వస్తోంది. కరోనా మహమ్మారి వల్ల 2021లో జన గణన ఆగిపోయింది. ప్రభుత్వ అలసత్వంతో జనగణన అసలు జరుగుతుందా అన్న అనుమానం ఏర్పడింది. రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ కార్యాలయం జనాభా గణన ప్రక్రియలో పౌరులను అడగడానికి 31 ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలిసింది.

**కుల గణనపై నిర్ణయం తీసుకోలేదు**


ఈ ప్రశ్నలలో మునుపటి జనాభా గణనలో అడిగినట్లుగా ఇంటి పెద్దలు షెడ్యూల్డ్ కులం లేదా షెడ్యూల్డ్ తెగ, ఇతర కుటుంబ సభ్యులకు చెందినవారా అనే అంశాలు ఉన్నాయి. దేశంలోని మొత్తం ఒబిసి జనాభాను తెలుసుకునేందుకు కుల గణనను ప్రతిపక్ష కాంగ్రెస్, వామపక్షాలు, ఆర్‌జెడి, డిఎంకె, ఎస్‌పి తదితర పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కుల గణనపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఒక అధికారి తెలిపారు.



# వాగ్దేవి అభిమతం సమాజ హితం

## సేవా కార్యక్రమాల్లో మేటి వాగ్దేవి వనిత క్లబ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 28)**




ఉగాది పర్వదినం రోజున కరీంనగర్ లో ప్రారంభమైన వాగ్దేవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఆరు నెలల్లోనే 70 కిపైగా కార్యక్రమాలు నిర్వహించి పలువురి ప్రశంసలు పొందుతోంది. వాగ్దేవి వనిత క్లబ్ కరీంనగర్ నిర్వహించిన విశిష్ట కార్యక్రమాలు సమాజ హితాన్ని చాటి చెబుతున్నాయి. ఎన్నికల సమయంలో ఓటు విలువ తెలిపే కరపత్రాన్ని ముద్రించి అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ కు పంచి ఓటు పట్ల అవగాహన, చైతన్యాన్ని కలిగించారు.వాగ్దేవి వనితా క్లబ్ చేపట్టిన మరొక విశిష్ట కార్యక్రమం పున్నమి రోజు కుంకుమ పూజ. "పున్నమి రోజు కుంకుమ పూజ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి వివిధ ఆలయాలలో క్లబ్ సభ్యులచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అంగన్వాడి నిర్వహించిన బాలామృతం సీమంతం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు. శ్రీ రామ నవమి రోజున సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి బంగారు పుస్తెలు మట్టెలు స్థానిక వావిలాలపల్లి రామాలయంలో అందజేశారు. అలాగే సారెను అమ్మవారికి సమర్పించారు. క్లబ్బు పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం ఉగాది రోజున జరిగిన సందర్భంగా పంచాంగ శ్రవణం, సేవా కార్యక్రమంలో భాగంగా బియ్యం పంపిణీ చేశారు. వాసవి అమ్మవారి జయంతి సందర్భంగా ప్రతి వారం వాసవి మాత జీవిత చరిత్ర పారాయణ కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వెంకట్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న బాల గోకులంలో అనాథ బాలలకు డిక్షనరీలను అందజేశారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాతృ పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా మేళ తాళాలతో మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో వంట సామాను వితరణ చేశారు. ఆలయాల సందర్శనల్లో భాగంగా కొండపాక అష్టాదశ శక్తి పీఠాల టెంపుల్, కాశీంపేట మనసా దేవి ఆలయ సందర్శన, పారువెళ్ల లక్ష్మీ గణపతి ఆలయ సందర్శన కోసం క్లబ్ సభ్యులను తీసుకువెళ్లారు. అపోలో హాస్పిటల్ సహకారంతో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడంతోపాటు ఇతర క్లబ్ సభ్యులకు మొక్కలను అందజేశారు. లక్ష్మీ గణేశా చండి గోసేవ ట్రస్ట్ వారు నిర్వహించే గోశాలలో పితృ దోష పరిహార పూజ కార్యక్రమాన్ని క్లబ్ సభ్యులతో నిర్వహించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ చేశారు. మున్సిపల్ కార్మికులకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువుల వితరణ కార్యక్రమాన్ని క్లబ్ పక్షాన ప్రత్యేకంగా నిర్వహించారు. ఉదయాస్తమాన సేవల కార్యక్రమంలో భాగంగా వాసవి అమ్మవారి ఆలయంలో పావు కిలో వెండి సమర్పించడంతో పాటు ఒక తోపుడు బండి ఇచ్చారు. అంధుల ప్రభుత్వ పాఠశాలలో బ్లైండ్ స్టిక్స్ అందజేశారు. పాఠశాల పిల్లలకు నోట్బుక్ లు, కంపాస్ బాక్సులు అందజేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కి మాస్కులు అందజేశారు. అంబేద్కర్ స్టేడియంలో క్లబ్ సభ్యులకు చెస్, బ్యాడ్మింటన్ షటిల్ పోటీలు నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వైద్యులను సన్మానించారు. ఆషాడ మాసం మెహందీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.స్థానిక సాత్విక హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మహిళా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పూరి జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రసాదాలు సమర్పించారు. స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పూర్వ అధ్యక్షురాళ్ళను సన్మానించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గీతా మందిరంలో జరిగిన కోటికుంకుమార్చనలో క్లబ్ సభ్యులు దాదాపు 40 మంది పాల్గొన్నారు. స్థానిక ధనగర్ వాడి ప్రాథమిక పాఠశాలలో ఎలక్ట్రిక్ బెల్, నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ, ప్లేట్స్, వాటర్ ట్యాంక్ అందజేశారు. అలాగే మహిళా మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. నియో హెల్పింగ్ హాండ్స్ అనాథ పిల్లల ఆశ్రమంలో పిల్లలకు నోట్ బుక్స్ బిస్కెట్లు ప్యాకెట్స్ పంచారు. రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సదస్సును ఘనంగా నిర్వహించి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ



అధికారిని సరస్వతి ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ధనగర్ వాడి పాఠశాలలో మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. వాసవి వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులను సన్మానించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుల పంపిణీ చేశారు. ఫిలిం భవన్ లో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించి ఇంజనీర్లను సన్మానించారు. ప్రకృతి పర్యావరణ సంరక్షణ కోసం చెట్లను పెంచే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే సీడ్ బాల్స్ ఆరువేలకు పైగా తయారు చేసి ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పేదలకు బ్లాంకెట్లను పంపిణీ చేసారు. బతుకమ్మ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యానికి నడక ప్రాధాన్యతను తెలియజేస్తూ అంబేద్కర్ స్టేడియంలో వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలుగా మాడిశెట్టి ఉమాదేవి ప్రధాన కార్యదర్శిగా ఎం స్వరూప బాధ్యతలు నిర్వహిస్తూ తమదైన సృజనాత్మక కార్యక్రమాలను చేపట్టి పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

## టపాకాయల దుకాణాలకు అనుమతులు లేకుంటే కఠిన చర్యలు ఎస్పీ చెన్నూరి రూపేష్

**పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి**



దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి.. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, జనావాసలకు దూరంగా షాప్ లను ఏర్పాటు చేసుకోవాలి.. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసే వారు తప్పకుండా సంబంధిత పోలీస్ అధికారుల నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. అందుకు గాను సంబంధిత సబ్-డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. దుకాణదా రులు ఎవరైనా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని వెల్లడించారు.

**టపాకాయల దుకాణాదారులు పాటించవలసిన నియమ, నిబంధనలు:**

టపాకాయల దుకాణాలను నెలకొల్పే వారు తప్పక సంబంధిత పోలీసు అధికారుల అనుమతి పొంది ఉండాలి.టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలి. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన స్థల యజమాని నుండి ఎన్.ఓ.సి సర్టిఫికేట్ పొంది ఉండాలి. షాపుకు-షాపుకు మధ్య వ్యత్యాసం 3 మీటర్లు మరియు రెసిడెన్షియల్/గృహనిర్మాణలకు 50 మీటర్ల దూరంలో ఉండాలి. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు. టపాకాయల దుకాణాలలో ఫైర్ ఆక్సిడెంట్ కు సంబంధించి తక్షణం స్పందించే విధంగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## గుండారెడ్డిపల్లి పాఠశాలకు కంప్యూటర్ వితరణ

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ అక్టోబర్ 28 )**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ కు చెందిన అమెరికా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆర్థిక సహకారంతో సుమారు 50 వేల రూపాయల విలువగల ప్రింటర్ కంప్యూటర్ ను పాఠశాలకు బహూకరించారు. విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన రావాలనే ఉద్దేశంతో పాఠశాల భౌతిక వనరులను తీర్చడంలో కృషి చేసినట్టు అవుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నేదునూరి కనకయ్య, భోగి గంగను ఉపాధ్యాయులు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎంఈఓ ఆర్ పద్మయ్య మాట్లాడుతూ పాఠశాలలకు దాతలు సహాయం అందించడం చాలా సంతోషమని అన్నారు. దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఇంగ్లీష్ చక్కగా మాట్లాడుతున్నారని పిల్లల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ లాస్య, తాజా మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు అశోక్ రెడ్డి, సుతారి కనకయ్య, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నరాల కోటేశ్వర్, రాజి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డీ , ఉపాధ్యాయులు నరసింహారెడ్డి,గణేష్, ప్రభాకర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కార్మిక సంక్షేమ బోర్డు ఆన్లైన్ పనిచేసేలా చూడాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 28)**

కార్మిక సంక్షేమ బోర్డు ఆన్లైన్ పనిచేయడం లేదని వెంటనే దానిని పనిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రఫీకి తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా సంక్షేమ బోర్డు లేబర్ ఆన్ లైన్ వ్యవస్థ పని చేయకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆన్లైన్ పనిచేయకపోవడం వల్ల వివాహ, మేటర్నటీ, యాక్సిడెంట్ కేసులు, నార్మల్ డెత్ లు డిసేబులటి లాంటికేసులు చాలావరకు కరీంనగర్ లేబర్ కార్యాలయంలో దాఖలు చేసినా నేటికీ డబ్బులు రావడం లేదని పేర్కొన్నారు. దీనివల్ల సామాన్య పేద కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని రెన్యువల్ చేయడా పెండింగ్ ఫైల్స్ కు సంబంధించిన డబ్బులు వెంటనే చెల్లించాలని, ఆన్లైన్ సర్వీసులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, తంబు సిస్టం వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. వెంటనే స్పందించిన అధికారులుపై సమస్యల పరిష్కారం కోసం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వినతి పత్ర సమర్పణలో తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య, సత్తయ్య, జంగ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎఫ్‌డీలు అదుర్స్

## చిన్న బ్యాంకు.. పెద్ద వడ్డీ
## సీనియర్ సిటిజన్లకు 9.50% వడ్డీరేటు

ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ).. రిస్క్‌కు దూరంగా, సురక్షితమైన పెట్టుబడికి చక్కని నిర్వచనం. అయితే ఇతర పెట్టుబడి సాధనాలతో పోల్చితే మాత్రం రాబడులు తక్కువ. కానీ కొన్ని బ్యాంకుల్లో ఎఫ్‌డీలపైనా ఆకర్షణీయ వడ్డీరేట్లున్నాయి. ఏకంగా 9 శాతానికిపైగానే వడ్డీ లభిస్తుండటం గమనార్హం. అవును.. సీనియర్ సిటిజన్లకు పలు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో గరిష్ఠంగా 9.50 శాతం వరకు వడ్డీరేటు వస్తున్నది.

**నార్త్‌ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**

546-1,111 రోజుల (18 నెలల ఒక్కరోజు- మూడేండ్ల 16 రోజులు) కాలవ్యవధి ఎఫ్‌డీలపై అత్యధికంగా సీనియర్ సిటిజన్లకు 9.50 శాతం వడ్డీరేటునిస్తున్నది. రూ.5 కోట్లలోపు ఎఫ్‌డీలకే వర్తిస్తుంది. ఈ ఏడాది జూన్ 25 నుంచి ఈ రేటు అమల్లోకి వచ్చింది.

**సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**

రెండేండ్ల నుంచి మూడేండ్లదాకా చేసే ఎఫ్‌డీలపై సీనియర్ సిటిజన్లకు ఇక్కడ 9.10 శాతం వడ్డీరేటు ఉంటుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 4 నుంచి వర్తిస్తున్నది.

**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**

సీనియర్ సిటిజన్లకు 1,001 రోజుల ఎఫ్‌డీపై 9.50 శాతం వడ్డీరేటు, 701 రోజుల ఎఫ్‌డీపై 9.25 శాతం వడ్డీరేటును ఈ బ్యాంక్ ప్రకటించింది. ఈ నెల 7 నుంచే ఇవి అమల్లోకి వచ్చాయి.

**ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**


1,001 రోజుల ఎఫ్‌డీపై 9.10 శాతం, 1,500 రోజుల ఎఫ్‌డీపై 9.25 శాతం వడ్డీరేట్లను సీనియర్ సిటిజన్ల కోసం ఈ బ్యాంక్ ఇస్తున్నది. ఈ ఏడాది జూన్ 7 నుంచి ఈ రేట్లు అమలవుతున్నాయి.



**అదనపు సౌకర్యాలు**

చాలా బ్యాంకులు సీనియర్ సిటిజన్లకు ఎఫ్‌డీలపై అదనపు వడ్డీరేట్లను అందిస్తున్నాయి. ఫిక్స్‌డ్ చేసే మొత్తాల ఆధారంగా ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో 0.50 శాతం నుంచి 0.75 శాతం మేర ఎక్కువ వడ్డీరేట్లు అమలవుతున్నాయి. అంతేగాక వృద్ధులకుండే సమస్యలు, ముఖ్యంగా ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఎఫ్‌డీలపై రుణాలనూ బ్యాంకర్లు ఇస్తున్నారు. అయితే చేసే ఎఫ్‌డీలపై ఈ రుణ మొత్తాలు ఆధారపడి ఉంటాయి. పెద్ద ఎఫ్‌డీలపై అంతే మొత్తాల్లో రుణ సదుపాయం దొరుకుతుంది. ఈఎంఐల్లో ఈ లోన్లను తీర్చుకోవచ్చు. ఇక అత్యవసరాల దృష్ట్యా ఎఫ్‌డీల ముందస్తు ఉపసంహరణలకూ కొన్ని సంస్థలు అనుమతినిస్తున్నాయి. అయితే ఇందుకు స్వల్ప మొత్తాల్లో జరిమానాలను చెల్లించాల్సి ఉంటుంది. 60 ఏండ్లు, ఆపై వయసుగలవారు తమ ఎఫ్‌డీలపై పొందే వడ్డీ ఆదాయానికి టీడీఎస్ మినహాయింపు కోసం సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ 15హెచ్‌ను సమర్పిస్తే ప్రయోజనాన్ని అందుకునే అవకాశాలున్నాయి. ఐటీ చట్టం 1961లోని సెక్షన్ 197ఏ, సబ్‌సెక్షన్ 1సీ ఇందుకు వీలు కల్పిస్తున్నది. వడ్డీరేట్లు, కాలవ్యవధి, ఇతర ప్రయోజనాలు సీనియర్ సిటిజన్లకు అత్యుత్తమ ఎఫ్‌డీ ఏది అనేది నిర్ణయిస్తాయి. కాబట్టి ఎఫ్‌డీని తీసుకొనే ముందు దాని ఫీచర్లను గమనించాలి.





## గూగుల్‌కు రూ.26 వేల కోట్ల జరిమానా
### చిన్న సంస్థను తొక్కేసిన కేసులో..


లండన్ : ఒక్క చిన్న సంస్థను తన టెక్నాలజీతో తొక్కేసిన కేసులో దిగ్గజ సెర్చింజన్ గూగుల్‌కు భారీ జరిమానా పడింది. 2006లో బ్రిటన్ చెందిన శివన్, ఆడమ్ రాఫ్ అనే దంపతులు ధరలను పోల్చుకోవడానికి వీలుగా 'ఫౌండమ్' అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. కాగా.. సెర్చింజన్‌లో కీ వర్డ్ ఉపయోగించి వెతికినప్పటికీ ఫౌండమ్ కనిపించకుండా గూగుల్ కుట్ర చేసిందనేది ప్రధాన అభియోగం. ఈ విషయాన్ని వ్యవస్థాపకులు గూగుల్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. పట్టించుకోలేదు. దీంతో వారు యూరోపియన్ కమిషన్‌కు 2010లో ఫిర్యాదు చేయడంతో దర్యాప్తులో గూగుల్ నిర్లక్ష్యం, అన్యాయం చేసినట్లు తేలింది. దీంతో గూగుల్‌పై 2.4 బిలియన్ పౌండ్స్ (దాదాపు రూ.26వేల కోట్లు) జరిమానా విధిస్తూ 2017లో తీర్పునిచ్చింది. దీనిపై గూగుల్ మళ్లీ అప్పీల్‌కు వెళ్లడంతో ఇటీవల యూరోపియన్ కోర్టు ఆఫ్ జస్టిస్ శివన్, ఆడమ్ రాఫ్‌లకు అనుకూలంగా తీర్పునిచ్చింది


## 4.21 లక్షల కోట్లు పెరిగిన సంపద
### సెన్సెక్స్ 602, నిఫ్టీ 158 పాయింట్లు అప్

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేకపడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు తోడు దేశీయ మదుపరులు ఎగబడి కొనుగోళ్లు జరపడంతో వరుసగా ఐదు రోజులుగా నష్టాల్లో కదలాడిన సూచీలు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 602.75 పాయింట్ల లాభంతో తిరిగి 80 వేల మైలురాయిని అధిగమించింది. మార్కెట్ ముగిసే సమయానికి 80,005 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ సైతం 158.35 పాయింట్లు అందుకొని 24,338.15 వద్దకు చేరుకున్నది. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గడంతో మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో దీపావళి కంటే ముందుగానే బ్లూచిప్ సంస్థల షేర్లు రాకెట్‌లా పేలాయి. దీంతో గత ఐదు రోజులుగా నష్టాలే చవిచూస్తున్న దేశీయ మదుపరులకు లాభాల రుచి తగిలింది. సోమవారం రూ.4 లక్షల కోట్లకు పైగా సంపదను పెంచుకున్నారు. దీంతో బీఎస్‌ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ విలువ రూ.4,21,138.2 కోట్లు పెరిగి రూ.4,41,20,059.86 కోట్లు(5.25 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది.

**ఐసీఐసీఐ బ్యాంక్ 3 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది.**

అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, టాటా మోటర్స్, ఎస్బీఐ, హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఇన్ఫోసిస్, రిలయన్స్, ఐటీసీ, ఎల్‌అండ్‌టీలు లాభాల్లో ముగిశాయి. కానీ, ఎయిర్‌టెల్, మారుతి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, కొటక్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లు నష్టాల్లో ముగిశాయి.





## డిజిటల్ అరెస్ట్ మోసాల వల్ల రూ.120 కోట్లు కోల్పోయిన భారతీయులు

న్యూఢిల్లీ : ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో డిజిటల్ అరెస్ట్ మోసాల వల్ల భారతీయులు రూ.120 కోట్లను కోల్పోయారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. సైబర్ మోసగాళ్లు చట్టాన్ని అమలు చేసే అధికారులుగా వ్యవహరిస్తూ%ౌ% చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేలా చేసి.. బాధితుల నుంచి డబ్బును డిమాండ్ చేసే వ్యవహారాన్నే డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్స్ అంటారు. ఈ వ్యవహారం గురించి ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో (జనవరి %-% ఏప్రిల్) భారతీయులు డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్స్ వల్ల రూ.120.30 కోట్లు, ట్రేడింగ్ స్కామ్ వల్ల రూ.1,420.48 కోట్లు, పెట్టుబడుల కుంభకోణం వల్ల రూ. 222.58 కోట్లు, రొమాన్స్ అండ్ డేటింగ్ స్కామ్ వల్ల రూ.13.23 కోట్లను కోల్పోయినట్లు మేము గుర్తించాము. డిజిటల్ అరెస్ట్ మోసాలకు పాల్పడే వారిలో చాలామంది లావోస్, మయన్మార్, కంబోడియాలో ఉంటున్నారు. ఈ దేశాల్లో ఉన్నవారు ఉద్యోగ ఉపాధి అవకాశాల పేరుతో భారతీయుల్ని సోషల్‌మీడియా ద్వారా ట్రాప్ చేసి.. వారి ద్వారా సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడుతున్నారు' అని ఆయన అన్నారు. ఈ డిజిటల్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని నరేంద్రమోడీ హెచ్చరించారు. కాగా, సైబర్ క్రైమ్‌కు సంబంధించి ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ నెలల మధ్య కాలంలో 7.4 లక్షల ఫిర్యాదులు వచ్చాయని నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సిఆర్‌పి) డేటా వెల్లడించింది. 2023 సంవత్సర కాలంలో 15.56 లక్షల ఫిర్యాదులు, 2022లో 9.66 లక్షల ఫిర్యాదులు అందాయని ఎన్‌సిఆర్‌పి డేటా తెలిపింది.

## బంగారం అమ్మకాలు తగ్గొచ్చు.. అధిక ధరల ఎఫెక్ట్

న్యూఢిల్లీ : బంగారం ధరలు ఆకాశాన్ని అంటడంతో ఈ ఏడాది దీపావళి పండగ సీజన్‌లో అమ్మకాలు పడిపోవచ్చని బులియన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతేడాది ఇదే సమయంతో పోల్చితే 15-20 శాతం వరకు విక్రయాలు, డిమాండ్ క్షీణించవచ్చని అభరణాల వర్తకులు ఆందోళనలో ఉన్నారు. ప్రస్తుతం 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం రూ.80వేల ఎగువన పలుకుతోంది. దీంతో సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొంది. సాధారణంగా దీపావళి, ధన్‌తేరాస్ సమయంలో దేశంలో అనేక మంది బంగారం కొనుగోళ్లకు శుభప్రదంగా భావిస్తారు. వినియోగదారులను ఆకర్షించడానికి అనేక అభరణాల విక్రయ సంస్థలు విద్యుత్ కార్లు, ఐఫోన్లు, ప్రతీ కొనుగోలుపై బంగారం నాణేలు, వెండి నాణేలు తదితర ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. అయినప్పటికీ పెద్ద డిమాండ్ లేదని తెలుస్తోంది. "బంగారం ధర నిరంతరం పెరుగుతోంది. హెచ్చు ధరలు వినియోగదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ ధరతో బంగారం



డిమాండ్ 15-20 శాతం మేర క్షీణించవచ్చు." అని సెన్‌కో గోల్డ్ అండ్ డైమాండ్ ఎండి, సిఇఒ సువంకర్ సేన్ పేర్కొన్నారు.



## హైదరాబాద్ రియల్టీ

న్యూఢిల్లీ : హైదరాబాద్ నిర్మాణ రంగం నత్తనడకన సాగుతున్నది. క్రయవిక్రయాల్లో మునుపెన్నడూ చూడని స్తబ్ధత నెలకొన్నది. అటు ఆఫీస్.. ఇటు హౌసింగ్ మార్కెట్ రెండూ వెలవెలబోతుండగా, ఈ పరిస్థితులపై వస్తున్న విశ్లేషణలు మరింత ఆందోళనకరంగా నిలుస్తున్నాయిప్పుడు. ఈ క్రమంలోనే ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ ప్రాప్‌టైగర్.. హైదరాబాద్‌సహా దేశంలోని 8 ప్రధాన నగరాల్లో సగటున పెరిగిన ఇండ్ల ధరలపై తాజాగా ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో హైదరాబాద్ అట్టడుగు స్థానానికి పడిపోయింది. గత ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంతో పోల్చితే ఈ ఏడాది ఇదే వ్యవధిలో చదరపు అడుగు ధర సగటు పెరుగుదల సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. కేవలం 7 శాతం పెరిగినట్టు ప్రాప్‌టైగర్ రిపోర్టు స్పష్టం చేసింది. హైదరాబాద్ మినహా మిగతా ఏడు నగరాల్లో ధరల పెరుగుదల గడిచిన ఏడాది కాలంలో సగటున రెండంకెల స్థాయిలో ఎగబాకడం గమనార్హం. గరిష్ఠంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 57 శాతం పెరుగుల కనిపించడం విశేషం.

**మందగమనంలోకి..**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రధానంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో జోరు కనిపించింది. దాదాపు పదేండ్లపాటు ఈ ఉత్సాహం కొనసాగింది. అయితే గత ఏడాది చివర్లో రాష్ట్రంలో అధికారం మారడం, ఆ తర్వాత కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, ఇతరత్రా పరిస్థితులతో ఒక్కసారిగా నిర్మాణ రంగంలో మందగమనం ఆవరించిందని రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీ నిపుణులు గట్టిగా చెప్తున్నారు. నిజానికి ఇప్పుడు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో కనిపిస్తున్న జోష్ కంటే గతంలో హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాలకున్న క్రేజే ఎక్కువ. గత ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో వ్యాపార, పారిశ్రామిక రంగాలు హైదరాబాద్‌కు క్యూ కట్టాయి. దీంతో ఉద్యోగ-ఉపాధి అవకాశాలూ పెరిగాయి. ఇది నిర్మాణ రంగ పరిశ్రమ బలోపేతానికి దోహదం చేసింది. కానీ ఇప్పుడు మార్కెట్‌లో వ్యాపార కార్యకలాపాలు తగ్గిపోవడం, పెట్టుబడులు కూడా అంతంతమాత్రంగానే ఉండటం, ద్రవ్యోల్బణం, అధిక వడ్డీరేట్లు.. ఈ ప్రభావాలకుతోడు రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు సైతం రియల్ ఎస్టేట్ వృద్ధిని చిదిమేస్తున్నాయన్న అభిప్రాయాలు సంబంధిత వర్గాల నుంచి బలంగా వ్యక్తమవుతున్నాయి.

**కానరాని పండుగ కళ**

వినాయక చవితి మొదలు 5 నెలలపాటు ఏటా రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో పండుగ కళ సంతరించుకుంటుంది. దాంతో నిర్మాణ రంగ అనుబంధ రంగాలూ కళకళలాడుతూంటాయి. ముఖ్యంగా దసరా, దీపావళికి ఇండ్ల అమ్మకాలు భారీగానే నమోదవుతాయని, కానీ ఈసారి ఆ పరిస్థితులు కనిపించట్లేదని రియల్టర్లు అంటున్నారు. దీంతో ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనూ రియల్ మార్కెట్ లేవకపోవచ్చనే అనుమానాల్ని వెలిబుచ్చుతున్నారు. ఇదే జరిగితే పెట్టిన పెట్టుబడులు పూర్తిగా నష్టపోతామని, ఇప్పటికే కట్టిన ఇండ్లు, ఫ్లాట్లు అలాగే ఉండిపోతున్నాయని, వాటిని అమ్ముకోలేక నానా అవస్థలు పడుతున్నామని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మొత్తానికి హైదరాబాద్ రియల్టీకి ఇంకొంత కాలం గడ్డుకాలమేనని చెప్పక తప్పని పరిస్థితి ఉందంటున్నారు.

**హైడ్రా ఎఫెక్ట్**

కొనుగోలుదారుల్లో ముఖ్యంగా హైడ్రా భయాలు బాగా పెరిగిపోతున్నాయని, అందుకే అంతా వెనకడుగు వేస్తున్నారని నగరంలోని మెజారిటీ రియల్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారిప్పుడు. ప్రధానంగా ఎగువ మధ్యతరగతి కస్టమర్లు ఇండ్ల కొనుగోళ్లను వాయిదా వేసుకున్నట్టు చెప్తున్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో సొంతింటి కల అనేది సగటు మనిషికి జీవితకాల స్వప్నమని, ఇంటి కోసం ఉన్నదంతా అమ్ముకొనైనా, జీవితాంతం కష్టపడటానికైనా సిద్ధపడుతారని ఇండస్ట్రీ గుర్తుచేస్తున్నది. హైడ్రా ఎఫెక్ట్‌తో మార్కెట్‌పై అపనమ్మకాలు ఏర్పడ్డాయని, ఎక్కడ ఏది కొంటే.. ఎవరొచ్చి కూలగొడుతారేమోనన్న భయాందోళనల్లో ఇప్పుడు కొనుగోలుదారులు పడ్డారని రియల్టర్లు వాపోతున్నారు. అందుకే ఇండ్ల కొనుగోళ్లకే దూరం జరుగుతున్నట్టు వారంతా చెప్తున్నారు



## అతడేమీ పాండ్యా కాదు.. వేగంగా బౌలింగ్ చేయలేడు

న్యూజిలాండ్ చేతిలో వరుసగా రెండు ఓటములతో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాల్ని సంక్లిష్టం చేసుకుంది భారత జట్టు. హ్యాట్రిక్ ఫైనల్ ఆడాలన్నా.. టెస్టు గద ను ముద్దాడాలన్నా ఇక ఆన్నిటికి అన్ని టెస్టులు గెలవాలి. ఈ నేపథ్యంలో కీలకమైన బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ కోసం సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. అయితే.. స్క్వాడ్‌లో కొత్త ముఖాలకు చోటివ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కుర్రాళ్లకు భలే చాన్స్ అని కొందరు అంటుంటే.. 'సీనియర్లు లేకుండా ఆస్ట్రేలియా పర్యటనా?' అని కొందరు పెదవి విరుస్తున్నారు. టీమిండియా మాజీ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ కూడా బీసీసీఐ సెలెక్టర్ల తీరును తప్పుబట్టాడు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను కాదని తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిని తీసుకోవడం అర్థ రహితమని ఎమ్మెస్కే అన్నాడు. ఐపీఎల్‌లో నిలకడగా రాణించిన నితీశ్ ఈమధ్యే బంగ్లాదేశ్‌పై టీ20 సిరీస్‌లో దంచేసి సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. తరచూ గాయాల బారిన పడే పాండ్యాకు బదులు నితీశ్‌కు అవకాశం ఇవ్వాలని బోర్డర్ %-% గవాస్కర్ ట్రోఫీకి ఎంపకి చేశారు. అయితే.. అనుభవం గల పాండ్యాను విస్మరించడం సరైన నిర్ణయం కాదని ఎమ్మెస్కే అభిప్రాయ పడుతున్నాడు.



## టీమిండియా హెడ్‌కోచ్‌గా లక్ష్మణ్.. గంభీర్‌కు ఏమైంది..?

స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఆడుతున్న భారత జట్టుకు నవంబర్‌లో బీజీ షెడ్యూల్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటన ఉన్నందున ప్రస్తుతం హెడ్‌కోచ్ గౌతం గంభీర్ జట్టుతో పాటు వెళ్లనున్నాడు. ఈ నేపథ్యంలో తాత్కాలిక కోచ్ అవసరం ఏర్పడింది. అందుకని మాజీ ఆటగాడు వీవీఎస్. లక్ష్మణ్ కు మరోసారి బాధ్యత అప్పగించాలని బీసీసీఐ పెద్దలు నిర్ణయించారు. నవంబర్‌లో దక్షిణాఫ్రికా పర్యటనకు లక్ష్మణ్‌ను ప్రధాన కోచ్‌గా నియమించనున్నారు. ఈ విషయమై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. లక్ష్మణ్‌తో పాటు నేషనల్ క్రికెట్ అకాడమీ కోచింగ్ బృంద కూడా దక్షిణాఫ్రికా వెళ్లనుందని సమాచారం.

# పదేండ్లుగా ఆడుతున్నా.. అతడు వైదొలిగితే నేనే కెప్టెన్




తనదైన రోజున నీళ్లలో మొసలి మాదిరిగా ఎంతటి పెద్ద జట్టునైనా వణికించే బంగ్లాదేశ్ ప్రస్తుతం కెప్టెన్సీ సమస్య ఎదుర్కొంటోంది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో తొలి టెస్టు ఓటమి అనంతరం 'మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా నేను ఉండలేను' అంటూ నజ్ముల్ హుసేన్ శాంటో (%చీుఖఎబశ్రీ ఎబంయఖఱఅ హాష్టుత్‌శీ%) స్పష్టం చేశాడు. దాంతో, అతడి వారసుడిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీనియర్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్ వీడ్కోలు పలకడంతో.. క్రికెటర్లలో ఒకరిని సారథిగా ప్రకటించే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ టెస్టు కెప్టెన్సీపై స్పిన్నర్ తైజుల్ ఇస్లాం (%ఖుఅయబశ్రీ ×ంశ్రీఖఎ%) ఆసక్తి చూపిస్తున్నాడు. శాంటో పగ్గాలు వదిలేస్తే.. నేనున్నాగా అంటూ సెలెక్టర్లకు ఈ స్పిన్నర్ చెప్పాడు. 'శాంటో టెస్టు కెప్టెన్‌గా తప్పుకుంటాడనే విషయం నా చెవిన పడలేదు. నిజం చెబుతున్నా అతడు సుదీర్ఘ ఫార్మాట్ పగ్గాలు వదిలేస్తాడని నాకు ఎవరూ చెప్పలేదు. నేను 10 ఏండ్లుగా జాతీయ జట్టుకు ఆడుతున్నా. టెస్టు కెప్టెన్సీ చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. క్రికెట్ అనేది బృందంగా ఆట. ముఖ్యమైన విషయం ఏంటంటే.. జట్టు ఎల్లప్పుడు మంచి స్థితిలో ఉండాలి. అయితే.. బయట జరిగే సంఘటనల వల్ల కొందరు ఆటగాళ్లు ప్రభావితం అవుతుంటారు. మరికొందరు మాత్రం అవేమీ పట్టనట్టు మౌనంగా తమ పని తాము చూసుకుంటారు. తైజుల్ ఇస్లాం నా విషయానికొస్తే.. రిలాక్స్‌గా ఉండాలనుకుంటా. నా పనేంటో దానిపై శ్రద్ధ పెడుతా. కానీ, టీమ్‌లో ఎవరు ఏం అనుకుంటున్నారో తెలియదు. ఎందుకంటే.. ప్రతి ఒక్కరి ఆలోచన తీరు విభిన్నంగా ఉంటుంది. మేము బోర్డు సమావేశాల్లో పాల్గొనం కదా' అని తైజుల్ తెలిపాడు. శాంటో తర్వాతి కెప్టెన్ అనిపించుకునేందుకు తైజుల్ ఉత్సాహంగా ఉన్నా బోర్డు మాత్రం ఇంకా స్పందించలేదు. ఒకవేళ శాంటో ఎవరి పేరైనా చెబుతాడా అని సెలెక్టర్లు, బోర్డు సభ్యులు వేచి చూస్తున్నారా? అనేది తెలియాల్సి ఉంది.

### టీమిండియా చేతిలో వైట్‌వాష్

నెల క్రితం పాకిస్థాన్‌పై 2-0తో టెస్టు సిరీస్ గెలుపొంది చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్‌కు భారత పర్యటన పెద్ద షాక్. వరుసగా రెండు మ్యాచుల్లో.. ఆపై టీ20ల్లోనూ ఘోర పరాజయం ఎదురైంది. సొంతగడ్డపై విజయంతో ఆ బాధను మర్చిపోవాలనుకున్నా బంగ్లా ఆటగాళ్ల ఆశ నెరవేరలేదు. మిర్పూర్‌లో జరిగిన తొలి టెస్టు మర్క్‌రమ్ సారథ్యంలోని దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. 7 వికెట్ల తేడాతో విజయం సాధించి 12 ఏండ్ల తర్వాత ఆసియా గడ్డపై మొదటి టెస్టు గెలిచింది. సిరీస్‌లో కీలకమైన రెండో టెస్టు అక్టోబర్ 29న ఛత్రోగ్రామ్ వేదికగా మొదలవ్వనుంది. అందువల్ల సఫారీలతో టెస్టు సిరీస్ ముగిశాక నయా కెప్టెన్‌పై బంగ్లా క్రికెట్ బోర్డు ఓ నిర్ణయం తీసుకోనుందని సమాచారం.

## పాకిస్థాన్ కోచ్‌గా రిజైన్ చేసిన గ్యారీ క్రిస్టన్

కరాచీ: పాకిస్థాన్ పరిమితి ఓవర్ల క్రికెట్ కోచ్ గ్యారీ క్రిస్టన్‌తన పదవికి రాజీనామా చేశారు. అపాయింట్‌మెంట్ తీసుకుని ఆర్నెళ్లు గడవక ముందే .. పాకిస్థాన్ బోర్డు, ఆయన మధ్య చీలకలు వచ్చాయి. 2011 వన్డే వరల్డ్‌కప్ సమయంలో భారత కోచ్‌గా ఉన్న గ్యారీ క్రిస్టన్.. ఏప్రిల్‌లో పాకిస్థాన్ కోచ్‌గా నియమితుడయ్యారు. రెండేళ్ల పాటు కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. కానీ పాకిస్థాన్‌కు మరో కోచ్‌గా ఉన్న జేసన్ గిలెస్పీతో గ్యారీ క్రిస్టన్‌కు విభేధాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఆటగాళ్లను ఎంపిక చేసే అధికారాలను ఎత్తివేయాలని బోర్డు నిర్ణయించింది. దీంతో క్రిస్టన్ ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల ఎంపిక ప్రస్తుతం సెలెక్షన్ కమిటీ ఆధ్వర్యంలోనే ఉంటుంది. త్వరలో గ్యారీ క్రిస్టన్ తన రాజీనామాపై అధికారిక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. పాకిస్థాన్ కోచ్‌గా వెళ్లడానికి ముందు.. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ కోచ్‌గా చేశారు.



## 'నోరు తెరిస్తే తప్పిస్తారు'.. పీసీబీపై మండిపడిన మాజీ క్రికెటర్

క్రికెట్‌లోనే కాదు ఫుట్‌బాల్, హాకీ, బ్యాడ్మింటన్.. ఆట ఏదైనా కోచ్ అంటే తప్పొప్పులు చెప్పాలి. లోపాలను సరిదిద్దుతూ జట్టును విజయ పథాన నడిపించాలి. ఏ జట్టుకైనా అలాంటి కోచ్‌నే కోరుకుంటుంది. కానీ. ప్రపంచ క్రికెట్‌లో పాకిస్థాన్ జట్టు తీరు మాత్రం విభిన్నం. ఎప్పుడు.. ఎలా ఆడుతుందో తెలియని ఆ జట్టుకు కోచింగ్ ఇవ్వడం ఎవరికైనా శక్తికి మించిన పనే. అందుకనే పాక్ టీమ్‌కు సుదీర్ఘ కాలం కోచ్‌గా సేవలందించాలంటే నమ్మిన సిద్ధాంతాలకు నీళ్లు వదలాల్సిందే. గత రెండేండ్లలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వివాదాస్పద నిర్ణయాలు.. కోచ్‌ల మార్పు అందుకు సాక్ష్యంగా నిలిచాయి.

## పింక్ శారీలో కుందనపు బొమ్మలా 'క' హీరోయిన్





## మేనల్లుడి మూవీలో మహేష్..

బిగ్ సర్ ప్రైజ్ సూపర్‌స్టార్ కృష్ణ మనవడిగా, మహేష్ బాబు మేనల్లుడిగా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు యంగ్ హీరో అశోక్ గల్లా. సూపర్‌స్టార్ కృష్ణ మనవడిగా, మహేష్ బాబు మేనల్లుడిగా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు యంగ్ హీరో అశోక్ గల్లా. ఫస్ట్ మూవీ హీరోతో కథానాయకుడిగా మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం దేవకీ నందన వాసుదేవ సినిమా చేస్తున్నారు. గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. డివైన్ ఎలిమెంట్స్ తో కూడిన యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటైర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారు.



## సాయి పల్లవికి నేను పెద్ద అభిమానిని : మణిరత్నం

తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం నటి సాయి పల్లవిని ప్రశంసలతో ముంచెత్తాడు. సాయి పల్లవికి నేను నేను పెద్ద అభిమానిని. తను అంటే చాలా ఇష్టమని. సమయం దొరికినప్పుడు కచ్చితంగా ఆమెతో సినిమా చేస్తానని మణిరత్నం వెల్లడించాడు. కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం అమరన్. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా జరుపగా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా దర్శకుడు మణిరత్నం వచ్చి మాట్లాడాడు. ఈ క్రమంలోనే సాయి పల్లవి గురించి మాట్లాడుతూ.. సాయి పల్లవికి నేను నేను పెద్ద అభిమానిని. తను అంటే చాలా ఇష్టమని. సమయం దొరికినప్పుడు కచ్చితంగా ఆమెతో సినిమా చేస్తానని మణిరత్నం వెల్లడించాడు.



## 'దేవర' నుంచి 'దావుదీ' సాంగ్ ఫుల్ వీడియో రిలీజ్

ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన దేవర చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం త్వరలో 50 రోజుల మార్క్‌ను అందుకోబోతుంది. అయితే ఈ మూవీ నుంచి మేకర్స్ తాజాగా దావుదీ ఫుల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఇప్పటికే ఆయుధా పూజ వీడియోను వదలగా.. రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. తాజాగా దావుదీ కూడా రావడంతో ఫ్యాన్స్ పండగా చేసుకుంటున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020